

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 28 | డిసెంబర్ | 2025 | పేజీలు : 19




## దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి

# కృత్రిమ అవయవాల పంపిణీ

రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

ఉచిత కృత్రిమ కాళ్ళ పంపిణీ శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి

సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి సేవాభావాన్ని ప్రశంసించిన మంత్రి

**వరంగల్, డిసెంబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య:** దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి కృత్రిమ అవయవాల పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదా య, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకు లు సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆధ్వర్యంలో భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి సహకారంతో వరంగల్ జిల్లా పరిధి కొత్తవాడ లోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భం గా మంత్రి కొండా సురేఖ మా ట్లాడుతూ కాళ్ల చేతులు లేని దివ్యాంగుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమం మిగతా 2లో..

## పట్టణాలు, గ్రామాల అభివృద్ధే

# ప్రభుత్వ ధ్యేయం

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

సుమారు రూ. 17 కోట్ల వ్యయంతో జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

భారత స్వాతంత్ర్య నాయకుడు నూకల రామచంద్రా రెడ్డి స్మారక విగ్రహావిష్కరణ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27,మేజర్ న్యూస్ (సూర్య):** పట్టణాలు, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మహబూబాబాద్ జిల్లాలోని కేంద్రంలో భారత స్వాతంత్ర్య నాయకుడు నూకల రామచంద్రా రెడ్డి స్మారక విగ్రహావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మిగతా 2లో..

## భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి



4లో

## కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో

# అభివృద్ధి శూన్యం



దొంగ మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

రైతు బంధు ఎగగొట్టిన రేవంత్ సర్కార్

ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ సర్కార్ విఫలం

జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసింది కేసీఆర్

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

ఆత్మీయ సన్మాన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మహబూబాబాద్ డిసెంబర్ 27మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.శనివారం బిఆర్ ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పిఎస్ ఆర్ కన్వెన్షన్ లో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్‌లు గా గెలుపొందిన ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేటీఆర్ హజరై మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ఫలితాలు అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి కానీ నేటి ఫలితాలు బిఆర్ఎస్ పార్టీకి మిగతా 4లో..




## కమిషనరేట్ లో పెరిగిన నేరాలు

మహిళలపై తగ్గిన నేరాలు

వరంగల్ కమిషనరేట్ పరిధిలో నియంత్రణలో నేరాలు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

6లో..

# పట్టణాలు, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి, ఇతర నేతలు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, ఇంచార్జి ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,ఆభారత స్వాతంత్ర్య నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి నూకల రామచంద్రా రెడ్డి స్మారక కాంస్య విగ్రహాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించి, పూలమాలలు వేశారు.అనంతరం మరిపెడ మండలంలో సుమారు 6 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ, బిటి రోడ్లు, వర్షపు నీటి కాలువ, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే డోర్నకల్ పట్టణంలో 8కోట్ల తో అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద 42.28 లక్షలతో ఏర్పాటు చేసిన మాజీ మంత్రివర్యులు దివంగత నూకల రామచంద్రా రెడ్డి గారి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణాలు గ్రామాల అభివృద్ధి ప్రభుత్వం దేయంగా పనిచేస్తూ అన్ని వర్గాల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం అన్నారు. మాజీ మంత్రివర్యులు నూకల రామచంద్రా రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించే భాగ్యం కలిగినందుకు గాను మనస్పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి, ఈ ప్రాంత ప్రజలకు అభినందనలు తెలిపారు. నూకల రామచంద్రా రెడ్డి గారి గురించి, వారి విద్యార్థి దశ నుంచి ఏ రకంగా పోరాటాలు చేశారు, అంచెలంచెలుగా ఒక్కొక్క మెట్టు ఎక్కి ఉన్నతమైన స్థానాన్ని ఎక్కారు అనేది గత స్మృతుల్ని జరిగిన సంఘటనలను స్మరించుకుంటూ వారి వ్యక్తిత్వాన్ని, వారు పడ్డ కష్టాన్ని, వారు ప్రజల పట్ల చూపించిన ప్రేమ, అభిమానం, ఆత్మీయత విశ్వసనీయతను ఎలా చూపించారు, రాజకీయాలంటే ఇలా కూడా చేయొచ్చనేది ఈరోజు వేదిక మీద ఉన్న ప్రముఖులందరూ గుర్తు చేసుకోవడం చాలా గొప్ప విషయమన్నారు.



భూస్వామిగా వారి నడవడికలో ఎక్కడా చూపించకుండా రాజకీయాల్లో నాలుగు పర్యాయాలు శాసనసభ్యులుగా, ప్రతి ముఖ్యమంత్రి కేబినెట్లో మంత్రిగా ప్రధానమైన పాత్రను పోషించిన వారి ఆస్తుల్ని కాపాడుకోవడం కోసం కాకుండా వారి ఆస్తుల్ని సంరక్షించుకోవడం కోసం కాకుండా చట్టం అనేది భవిష్యత్తు కాలానికి ఉపయోగపడాలని రెవెన్యూ చట్టంలో అనేక సంస్కరణలు తేవడమే కాకుండా గిరిజన ప్రాంతమైన ఈ ప్రాంత ప్రజలకి ముఖ్యంగా లంబాడి సోదరులకి ఉపయోగపడే అనేక చట్టాలతో పాటు చివరికి లంబాడీ కులాన్ని కూడా ఎస్టీ జాబితాలో కావాలని ఆనాటి కేబినెట్లో కొట్లాడి ఒప్పించి దాన్ని ఎస్టీలకు తీసుకువచ్చిన మహానుభావుడు నూకల రామచంద్రా రెడ్డి అని అన్నారు. ఇలా ప్రతి అంశంలో ప్రతి కార్యక్రమంలో తనదైన మార్పుని చూపిస్తూ అంచెలంచెలుగా ఎదిగి ప్రముఖులతో వారికి




ఉన్న సాన్నిహిత్యం చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో, సహచర మంత్రులతో సంప్రదించి నూకల రామచంద్రా రెడ్డి పేరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా చేస్తా అని అన్నారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, దివంగత నూకల రామచంద్రా రెడ్డి మనవరాలు రాధిక రెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ఎంఎల్సీ తకేళ్ళపల్లి రవీందర్ రావు, ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, డీసీసీ అధ్యక్షుడు భారత్ చందర్ రెడ్డి, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, మాజీ ఎంపి రామసహాయం సురేందర్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలు మాట్లాడుతూ దివంగత నూకల రామచంద్రా రెడ్డి సేవలను ఎంతగానో కొనియాడారు.తదనంతరం డోర్నకల్ మండల కేంద్రంలో ట్యాంక్ బండ్ రెండు కోట్లు, బీటీ రోడ్డు డ్రైనేజ్ పనులకు ఎనిమిది కోట్ల విలువగల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 50 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. అదే విధంగా మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ కోసం స్వచ్ఛ ఆటోలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, మరిపెడ, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, అన్ని విభాగాల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి కృత్రిమ అవయవాల పంపిణీ



మొదటి పేజీ తరువాయి..

చేపట్టడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు సీనియర్ ఐఏఎస్ నరహరి సేవలను మంత్రి ప్రశంసించారు, సొంత ఊరిలో ఆసుపత్రి నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని, విద్యా వికాసం కోసం, యువతి యువకులకు ఉపాధి కొరకు ఆలయ ఫౌండేషన్ వారు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ముంపుకు గురైన ప్రాంతాలలో నిత్యవసర సరుకులను అందించారని, గత 12 సంవత్సరాల కాలం నుండి ట్రస్టు ద్వారా ప్రజలకు సామాజిక సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని తెలిపారు. సేవే మార్గంగా ముందుకు పోతున్న క్రమంలో మహావీర్ సొసైటీ వారు భాగస్వాములు కావడం మరింత బలాన్ని ఇచ్చిందని తెలిపారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కలచి వేస్తాయని, వారికి ప్రభుత్వం ఆసుపత్రుల్లో కృత్రిమ అవయవాలు అందిస్తారని, అవి అధిక బరువు తో కూడుకొని ఉంటాయని అన్నారు. వాటిని వినియోగించుకోవడం దివ్యాంగులకు కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుందని, ఈ ట్రస్ట్ ద్వారా అందించే పరికరాలు నాణ్యతతో పాటు తక్కువ బరువుతో దివ్యాంగులు వినియోగించుకునే విధంగా ఉపయుక్తం గా ఉన్నాయని తెలిపారు. దివ్యాంగు లైనప్పటికీ అసాధ్యాలను సుసాధ్యం చేసిన వ్యక్తులు ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఉన్నారని అన్నారు. కరీంనగర్ స్థానికత్వం ఐనప్పటికీ సొంత గడ్డకు మంచి చేయాలన్న సంకల్పంతో ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న వారి సేవలు మరువ లేనివని, దేశం గర్వించదగ్గ వ్యక్తుల్లో నరహరి ఒకరని, అట్టడుగు స్థాయి నుండి ఉన్నతం గా ఎదిగారని, మారు మూల తండాల్లో అనేక వైద్య శిబిరాలు నిర్వహించారని పేదల కోసం వందలాది రక్త దాన శిబిరాలు నిర్వహించారని తెలిపారు. వేలాదిమంది దివ్యాంగులకు కృతిమ అవయవాలతో పాటు ట్రై సైకిల్ లు, వీల్ చైర్లు వినికిడి యంత్రాలను అందజేస్తున్నారని, అంతే కాకుండా పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీ లలో విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తున్నారని మంత్రి కొనియాడారు. కృత్రిమ పరికరాలు ఆమర్చుకున్న దివ్యాంగుల కు ఏమైనా సమస్యలు తలెత్తితే వారి సౌకర్యార్థం ప్రతి బుధవారం ఐదుగురు అవసరార్దులను హైదరాబాద్ లోని మహావీర్ సొసైటీ కి తీసుకువెళ్ళి చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ లో క్యాంప్ ఏర్పాటు చేసి కృత్రిమ పరికరాలు అందించడం ఆనందంగా ఉందని, నగరంలో రెండు రోజుల పాటు శిబిరం ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలుగకుండా శిబిరం నిర్వహించడం, ఆలయ ఫౌండేషన్ ద్వారా విద్యా వైద్యం తో పాటు అనేక సేవా సామాజిక కార్యక్రమాలను చేయడం సంతోషం గా ఉందని తెలిపారు. ఒక ఐ ఏ ఎస్ అధికారి తన స్వంత రాష్ట్రం లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని అన్నారు. సీనియర్ ఐఏఎస్ నరహరి మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడానికి అన్ని విధాలుగా సహకరించిన మంత్రి , వరంగల్ జిల్లా అధికార యంత్రాంగం, కలెక్టర్, బల్దియా మేయర్, కమిషనర్ లకు ధన్యవాదాలు తెలిపిన ఆయన తన తండ్రి మరణం అనంతరం సాంప్రదాయం ప్రకారం కర్మ కార్యక్రమాలు నిర్వహించడం భోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ అని ఏ కార్యం చేయాలన్న డబ్బే ప్రధానం అని భావించిన క్రమం లో ఈ సంస్థను నడిపిస్తున్న





తన మిత్రులు, కుటుంబసభ్యులు, మహావీర్ ట్రస్ట్ వారి సహకారంతో మొదటిసారి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మూడు ప్రాంతాల్లో కృత్రిమ అవయవాల క్యాంపు ను తన మిత్రుడి ప్రథమ వర్ధంతి సందర్భం గా నిర్వహించడం జరిగిందని తెలిపారు. అప్పుడు 400 మందికి మహావీర్ సంస్థ ఆధ్వర్యం లో సంస్థ సెక్రెటరీ సహకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి తెలంగాణ జిల్లాల్లో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. కాళ్లు అమర్చే క్రమం లో ముఖ్య ఘట్టం పరికరాల తయారు చేయడానికి సంస్థ బృందం మొత్తం ఇక్కడికి వచ్చిందని మూడు రోజుల పాటు ఇక్కడే ఉండి కొలతలు తీసుకొని తయారు చేసి ఆ పరికరాలను ఆ అవయవాలకు అమర్చి దగ్గరుండి వాటి పనితీరును పరిశీలిస్తారని తెలిపారు. గతం లో రాష్ట్ర వ్యాప్తం గా వివిధ ప్రాంతాల్లో క్యాంపు లు ఏర్పాటు చేసినపుడు వరంగల్ ప్రాంతం లో కృత్రిమ అవయవ అవసరార్డులు ఎక్కువ సంఖ్యలో ఉంటారని తమ దృష్టికి రావడం వల్ల ఇక్కడ క్యాంప్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి 3, 4 సం.లకు ఒకసారి పరికరాలను మార్చాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తి దాయకం గా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భం గా అవసరార్ధులకు మంత్రి మేయర్ కలెక్టర్ లు కృత్రిమ అవయవాలను అందజేశారు. కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తోపాటు కార్పొరేటర్లు ఆడెపు స్వప్న బసవరాజు కుమారస్వామి, కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మెన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు , మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, ట్రస్టు సీఈఓ రమేష్ బాబు, భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలి

## జీఓ 52ను వెంటనే సవరించాలి

## టీఎస్జేయూ, టీయూడబ్ల్యూజే హెచ్143 డిమాండ్

ములుగు, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 252లోని లోపాలను వెంటనే సవరించి, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ టీయూడబ్ల్యూజే హెచ్-143 యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో యూనియన్ రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట టీయూడబ్ల్యూజే హెచ్ 143నాయకులు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేయగా టీఎస్జేయూ నాయకులు జిల్లా అడిషనల్ కలెక్టర్ సిహెచ్.మహేందర్ జీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గతంలో అమలులో ఉన్న జీఓ 239 స్ఫూర్తితో కొత్త జీఓ 252ను సవరించాలని, లేనిపక్షంలో జర్నలిస్టుల హక్కులకు ఇది గొడ్డలి పెట్టుగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత జీఓ వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు, చిన్న పత్రికలు తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టుల ఉపాధి, గౌరవం, భద్రతలకు భంగం కలుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు అక్రిడేషన్ కలిగిన సుమారు 10వేల మంది






జర్నలిస్టులు తమ అక్రిడేషన్లను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో బిగ్ కేటగిరీ పత్రికలకు 20మంది కరస్పాండెంట్లు, 20మంది డెస్క్ జర్నలిస్టులు, 4గురు కెమెరామెన్లకు అక్రిడేషన్లు మంజూరు చేయగా, ప్రస్తుతం వాటిని 12 కరస్పాండెంట్లు, 12 డెస్క్ జర్నలిస్టులు, 3 కెమెరామెన్లకు తగ్గించడం అన్యాయమని అన్నారు. ఇదే విధంగా జిల్లా స్థాయిలో కూడా కోత విధించడం సరైంది కాదన్నారు. గతంలో కేబుల్ ఛానళ్లకు రాష్ట్ర స్థాయిలో 12అక్రిడేషన్లు ఉండగా, ప్రస్తుతం వాటిని పూర్తిగా సున్నాకు పరిమితం చేయడం దారుణమని అన్నారు. నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు గతంలో ఇచ్చిన అక్రిడేషన్లను కొత్త జీఓలో పూర్తిగా తొలగించడం సరికాదని విమర్శించారు. డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ మీడియా కార్డు పేరిట విభజన తీసుకురావడం జర్నలిస్టు సమాజంలో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందని, ప్రభుత్వ ప్రతిష్ఠకు కూడా భంగం కలిగించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ సీనియర్ నాయకుడు, ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొట్టె రాజిరెడ్డి, నాయకులు దూడబోయిన రాకేష్, చుంచు రవి, గాదం దేవేందర్, మోడెం సారంగపాణి, బోయిన పల్లి శ్రీధర్, మాట్ల సంపత్, పోలోజు రామ్మూర్తి, వేముల సతీష్, ఆవుల వెంకన్న, కోరి అరవింద్, గొల్ల నరేందర్, రాజు, కంది జీవన్ రెడ్డి, సల్లూరి మహేందర్, సుంకరి సంపత్, పత్తి కోటేశ్వర్, టీఎస్జెయు ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజువర్ధన్, ఉపాధ్యక్షుడు నాగపురి హరినాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, కమిటీ సభ్యులు పెండెం బిక్షపతి, కోటి లింగాచారి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## విఆర్కె పురం సర్పంచ్ డి రమ్య కి వినతిపత్రం

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంవి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో మహిళ భవనం కొరకు 200 చదరపు గజాల స్థలం బిల్డింగ్ నిర్మాణం కొరకు కేటాయించాలని గ్రామ సంఘం తీర్మానం చేసుకుని సర్పంచ్ కి అందజేయడం జరిగింది నూతన బిల్లింగ్ స్వయం సహాయక సంఘాలకు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఒక బిల్డింగు కట్టుట కొరకు స్థలం కేటాయించాలని సంబంధిత సర్పంచ్ కి సంబంధిత గ్రామపంచాయతీ సెక్రటరీ కి వినతి పత్రం వివోఏలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దాసరి రేఖ, బండారి శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని ఇసుక క్వారీ లలో కాంట్రాక్టర్స్ ఆగడాలు అరికట్టాలి.!



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 27 సూర్యా మేజర్ న్యూస్: వెంకటాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు వెంకటాపురం మండలంలలో శనివారం మీడియా మిత్రులతో జరిగిన సమావేశంలో గంప రాంబాబు మాట్లాడుతూ మండలంలోని ఇసుక క్యారీ లకు ఆన్లైన్ ద్యారా వచ్చే లారీలకు సరైన డంపింగ్ యాడ్లు లేక రోడ్ల మీద పార్కింగ్ చేయటము వలన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునేవాళ్ళులేరు. అందువలన మండలంలోని రోడ్లు మార్మతులు చేసిన తర్వాతనే లారీ నడిపే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. మేడరం మహా జాతరకు కు రోడ్లు నిర్మాణం పూర్తి చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా ధర్నాలు చేపడతా మని తెలియజేయడం జరిగింది

## నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం

### ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ ఆధ్వర్యంలో



మల్హార్ 27 డిసెంబర్ మేజర్ న్యూస్ సూర్య : మండలంలో ఇటివల జరిగిన పంచాయతీ ఎన్నికలి నూతనంగా ఎన్నికైన సర్పంచులను, ,ఉప సర్పంచులను, వార్డు సభ్యులను శనివారం ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రుద్రారం సర్పంచ్ చంద్రగిరి సంపత్, ఉప సర్పంచ్ బడితల కుమారస్వామి, వార్డు సభ్యులు చంద్రగిరి అశోక్, బాసిక అశోక్, గాదె గట్టయ్య, మోత్కూరి మహేష్, సంధ్య రాణి, జాడి సమ్మయ్య, అనసూర్య, ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, వళ్లెంకుంట ఉప సర్పంచ్ కట్కం నరేష్ స్వప్నలను శాలువాల తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి - ఆరూరి కుమార్



గీసుగొండ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మండల కమిటీ మీటింగ్ జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో పాలించే బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ దేశంలోని మెజార్టీ కార్మిక సంఘాలు వ్యతిరేకించిన నవంబర్ 21 నుండి కేంద్ర ప్రభుత్వము నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేసి కార్మికులను వెట్టిచాకిరికి గురిచేసిందని, కేంద్ర ప్రభుత్వము మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని పేరు మార్చి విబిజి రాంజీ అని పేరు మార్చి స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న మహాత్మా గాంధీని అవమానపరిచిందని అన్నారు.అలాగే ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం తన వాటాను 90% నుంచి 60 శాతానికి తగ్గించిందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వము గతంలో లాగా మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని కేంద్రవాట 90% ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వము రైతాంగానికి గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని అన్నారు.ప్రభుత్వము కార్పోరేట్ శక్తులైన టాటా,బిర్లా,ఆదాని,అంబానీలకే మేలు చేసిందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వము వ్యవసాయ కూలీలకు కార్మిక వర్గానికి రైతులకు తీవ్ర నష్టం చేసిందని,రాబోయే రోజులలో కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలను విరమించుకునే వరకు ప్రజలను సమీకరించి పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ తోగిటి బ్రహ్మాచారి, పోలేబోయిన శ్రీనివాస్,సిఐటియు మండల నాయకులు గోరుకంటి రమేష్,బండి కొమ్మాలు,బరిగెల పోశయ్య,కోట సంతోషా,తాళ్ల పెల్లి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ని సన్మానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు

మహాదేవపూర్ డిసెంబర్ 27. మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ గ్రామపంచాయతీ సర్పంచిగా గెలుపొందిన హసీనా అక్బర్ ఖాన్ ఉప సర్పంచ్ తుంగల శ్రీజ ను రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు శనివారం నాడు ఘనంగా సన్మానించారు. మహాదేవపూర్ లో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం లో పాల్గొన్నా అనంతరం నూతన సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ నివాసంలో వారిని కలిసి పంచాయతీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అశ్రర్, హరీష్ గడ్డం స్వామి మొగిలి మహమ్మద్ శేఖర్ రాములు తోపాటు చిటికేసి చక్రధర్ రాఘవేంద్ర నాగరాజు కళాధర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం



మొదటి పేజీ తరువాయి..

అనుకూలంగా వచ్చాయన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు రైతుబంధు, రైతు బీమా ఇస్తే కాంగ్రెస్ సర్కార్ రైతుబంధును ఎగ్గొట్టిందని ఆరోపించారు. గోదావరి నుండి డోర్నకల్ వరకు నీళ్ల తీసుకువచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. అంతేకాకుండా సమగ్రంగా గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. 420 హామీలతో,దొంగ మాటలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఇచ్చిన ఒక్కొక్క హామీ కి సోనియా ప్రియాంక రాహుల్ గాంధీ మీద ఒట్టేసి ప్రజలు నమ్మించి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మరిచిపోయిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మానుకోటకు వచ్చినప్పుడు మాజీ ఎంపీ నూకల రామచంద్రారెడ్డి ని గురించి విగ్రహం పెట్టాలని ఆనాడే కేసీఆర్ అన్నారని,అది నేడు అమలు జరిగేందుకు కృషి చేసిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. ఢిల్లీకి మూతలు మూసిన గులాం రేవంత్ రెడ్డి అహంకారంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను దూషిస్తున్నాడని అన్నారు. కెసిఆర్ ను రేవంత్ అహంకారంతో దూషిస్తే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.జాతీయ స్థాయిలో తెలంగాణ లో 30 శాతం గ్రామాలకు జాతీయ అవార్డులు కేసీఆర్ హయాంలో వరించాయాని పేర్కొన్నారు.రాష్టానికి ముఖ్యమంత్రి కి ఎంత అధికారం వుంటోంది ,గ్రామాల్లో సర్పంచ్ లకు అన్ని అధికారులు వుంటాయని,గ్రామ పంచాయితీ కి వచ్చే నిధులను ఆపే శక్తి ఎవరికి లేదన్నారు.రాజ్యాంగం ప్రకారం అన్ని గ్రామ పంచాయతీ లకు నిధులు వస్తాయన్నారు.బీఆర్ ఎస్ సర్పంచ్ లు గ్రామాలను అభివృద్ధి చేసి కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసరాలే ఉండాలని సూచించారు. జిల్లా ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది కేసీఆర్ రేనని అన్నారు.అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీకు ఒక్కటే భాష వచ్చు ,నాకు మూడు భాషలు వచ్చు మాకు సంస్కారం వుందని,మాకు సంస్కారం వుంది కాబట్టి కుటుంబ సభ్యుల జోలికి పోవడం లేదని ఎద్దేవా చేశారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం గెలుపొందిన సర్పంచులు ,ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులను శాలువాతో సన్మానం చేసే, అభినందించారు. అనంతరం మాజీ పార్లమెంటు సభ్యుడు నూకల రామచంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్రావు, మాజీ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ,రాజ్యసభ సభ్యులు ఓద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి డిఎస్ రెడ్యా నాయక్, మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, మాజీ మంత్రి వినోద్ కుమార్, బస్వరాజు సారయ్య, బిఆర్ ఎస్ నాయకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి,యాళ్ళ మురళిధర్ రెడ్డి, ముత్యం వెంకన్న, పాల్వాయి రాంమోహన్ రెడ్డి,మార్నేని వెంకన్న,కన్న,జెర్రిపోతుల వెంకన్న, వివిధ మండలాల సర్పంచులు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## బాధిత కుటుంబానికి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం



రాయపర్తి,డిసెంబర్ 27(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనికి చెందిన పోలీస్ యాకయ్య కుమారుడు ఐత నల్ల ప్రశాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం వరంగల్ లోని వారి నివాసంలో బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు లేతాకుల రంగా రెడ్డి,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, ఖిఖి ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్,సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, ఐత రవి, ఐత జంపి, గుండె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

### క్యూ లైన్ నిర్మాణంలో వేగం పెంచాలి
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




తాడ్వాయి డిసెంబర్ 27మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతరకు ముందస్తు మొక్కలు చెల్లించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని,క్యూ లైన్ నిర్మాణాలలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబం. దిత అధికారులను సూచించారు.శనివారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపు ఆదివారం, సెలవు రోజులలో అధిక సంఖ్యలో భక్తులు



ముందస్తు మొక్కలు చెల్లించుకోవడానికి వచ్చే అవకాశం ఉందని, వారికి ఎలాంటి అసౌకర్యం ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో జరుగు తున్న అభివృద్ధి పనులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మోడల్ క్యూలైన్ నిర్మాణాలు పరిశీలించి పనులలో వేగం పెంచాలని క్యూలైన్లలో ఉండే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేయాలని, ఆలయ ప్రాంగణంలోని భారీ రాతి స్తంభాలపై త్వరితగతిన బ్రాకెట్లను ఏర్పాటు చేయాలని, ఆలయ ఫ్లోరింగ్ పనులు వేగంగా పూర్తిచేయాలని, సెంట్రల్ లైటింగ్ స్తంభాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఓ వీరస్వామి, ఆర్ అండ్ బి ఈ ఈ సురేష్, తహసిల్దార్ సురేష్ బాబు, సంబంధిత అధికారులు,గుత్తేదారులు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య సంరక్షణకు
# నట్టల నివారణ కార్యక్రమం



## పశు పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య : పాడి పంట లతో పాటు పశు సంపద కూడా ముఖ్యమని గొర్రెలు, మేకల పెంపకం దారులు వారి జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణ ముందు తాగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జిల్లాలో గొర్రెల, మేకల పెంపకం ప్రధాన జీవనాధారంగా ఉన్న కుటుంబాలకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నట్టల నివారణ కార్యక్రమం పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు మాంస ఉత్పత్తి, ఉపాధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుందన్నారు. జిల్లా లో గొర్రెలు, మేకలు కలిపి మొత్తం 6,25160 ఉన్నాయని ఇప్పటి వరకు 70 క్యాంపు లను నిర్వహించి ఇప్పటి వరకు 1543 మంది రైతులకు చెందిన 198504 గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందును పంపిణి చేశామన్నారు గొర్రెలు, మేకలకు సకాలంలో డివార్మింగ్ మందులు తాపించడం వలన అవి ఆరోగ్యం గా ఉంటాయని వాటిని పెంచుకునే ప్రతీ ఒక్కరు ఈ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నట్టల మందు వల్ల పశువులకు కలిగే లాభాలు పశు సంపదను పెంచెందుకు జీవాలను ఆరోగ్యంగా ఉంచడానికి నట్టల మందు ఇవ్వడం వల్ల ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుందని తెలిపారు.

బరువు పెరగడానికి సహాయపడి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. బరువు పెరిగిన గొర్రెలు మార్కెట్లో ఎక్కువ ధరకు విక్రయించ వచ్చునని, ఒక్క గొర్రె సగటున 1-1.5 కిలోల వరకు అదనపు బరువు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా పిల్ల గొర్రెల్లో (ల్యాంబ్స్) పురుగుల వల్ల వచ్చే మరణాలు తగ్గుతాయని, రోగబాధ (మోర్బిడిటీ) తగ్గి, మందల స్థిరత్వం పెరుగుతుందని తెలిపారు.





# మృతుల కుటుంబాలకు ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆర్థిక సహాయం

## ఎంపీ వంశీకృష్ణ కు మృతుల కుటుంబాల కృతజ్ఞతలు

మల్హర్, డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన మంథని గణేష్ అనే యువకుడు ఇటివల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అలాగే కొండంపేట గ్రామానికి చెందిన శనిగరం రాఘవ అనే యువకుడు సైతం ఇటివల మృతి చెందగ విషయం తెలుసుకున్న పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశికృష్ణ వెంటనే స్పందించి ఒక్కో కుటుంబానికి రూ 10 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని శనివారం రోజున తన ఇంచార్జిలతో బాదిత కుటుంబాలకు అందజేశారు. ఎల్లవేళల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్ట కాలంలో అండగా నిలిచిన పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశికృష్ణ కు మృతుల కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వంశీకృష్ణ ఇంచార్జి మదాసు విజయ్, పిట్టల రవి, మాల మహానాడు సంఘం నాయకులు ఎడ్ల అరుణ్, జక్కుల రమేష్, గడ్డం ముత్తయ్య, వేల్పుల పోచయ్య, వేల్పుల మల్లయ్య, నారా రాజేష్, గడ్డం సమ్మయ్య, మారపాక వినయ్, ఎడ్ల సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ వేముల శ్రీశైలం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి కొండా సురేఖ పరామర్శ



వరంగల్ :డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య)40వ డివిజన్ ఉర్సు ప్రాంతం లో కొద్దిరోజుల క్రితం అకాల మరణం పొందిన బత్తిని జయశ్రీ కుటుంబ సభ్యులను మంత్రి కొండా సురేఖ పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్,మీసాల ప్రకాష్,మాజీ కార్పొరేటర్ బత్తిని వసుందర,జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు బత్తిని అఖిల్,కొత్తపెల్లి శ్రీనివాస్,మడిపెల్లి క్రిష్ణ,బత్తిని నవీన్, దాసి రాందేవ్,ఆవునూరి రాంమూర్తి, పాల కుమారస్వామి,మాడూరి సుధాకర్, బత్తిని సతీష్,నాగపూరి బుజ్జిబాబు, నాగపూరి కుమారస్వామీ, కంకల సత్యవతి,బొడ్డు రాజమణి,మండలసంతోష,బత్తిని మహేందర్,బస్కె కళ్యాణ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయం జరగాలనే లక్ష్యంతో పని చేస్తున్న

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

## కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ టౌన్, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు న్యాయం జరగాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ, కాజీపేట మండలాలకు చెందిన 84 మంది లబ్ధిదారులకు రూ.84,09,744 విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పాలన దిశ పూర్తిగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతుల్యంగా అమలవుతున్నాయని స్పష్టం చేశారు. గత పాలనలో పరిమితులకే పరిమితమైన పథకాలు, నేడు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరుతున్నాయని పేర్కొన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నియోజకవర్గంలో ఎలాంటి పైరవీలు, సిఫారసులు, దళారుల వ్యవస్థకు తావు లేకుండా ప్రభుత్వ పథకాలు అమలు అవుతున్నాయని స్పష్టంగా చెప్పారు. ప్రజలకు న్యాయం జరగాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నేరుగా ప్రయోజనం అందేలా వ్యవస్థను శుద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. పేదలు, మహిళలు, మైనారిటీల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ రాజకీయ అజెండా అని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ పిల్లలకు పలకలు, వాటర్ బాటిల్స్ పంపిణీ




తాడ్వాయి డిసెంబర్ 27మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రాలలో శనివారం యువతరం యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పెండ్యాల దశరథం ఆద్వర్యంలో మండలంలోని ఇందిరానగర్, తాడ్వాయి 12, నర్సింగాపూర్ తదితర అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలకు పలకలు,కథల పుస్తకాలు ,స్టీల్ వాటర్ బాటిల్స్ నూతన సర్పంచ్ కొట్టెం ప్రవళిక చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాడ్వాయి సర్పంచ్ మాట్లాడుతూ ఈ అంగన్వాడీ కేంద్రం మన గ్రామానికి ఎంతో ముఖ్యమైనదని ఇక్కడ పిల్లలకు పోషకాహారంతో పాటు ప్రాథమిక విద్యాభ్యాసం అందిస్తు ఆరోగ్య సంరక్షణలో అవగాహన కల్పించాడం జరుగుతుందని వివరించారు.చిన్న వయసులోనే మంచి అలవాట్లు,పరిసరాల పరిశుభ్రత పై అవగాహనతో పాటు సరైన విద్య,సంపూర్ణ ఆరోగ్యం లభిస్తే పిల్లలు భవిష్యత్తులో మంచి పౌరులుగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు పిల్లల కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని, తల్లిదండ్రులు పిల్లలను నిత్యం అంగన్వాడీకి పంపిస్తూ సహకరించాలని కోరారు.బాలింతలు, గర్భిణీ స్త్రీలు,కిశోర బాలికలు నిత్యం ఈ కేంద్రాలకు రావాలని,టిచర్ లు అందించే సేవలు సద్వినియోగపర్చు కోవాలని సూచించారు.గ్రామంలోని ప్రతి ఒక్కరు అంగన్వాడి సేవల అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.కార్యక్రమంలో ప్రథం – ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బండారు అనిల్ కుమార్,ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రిష్ణయ్య,జడ్పీ హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు రేణుక, అంగన్వాడి టీచర్లు రుక్మిణీ , ఆదిలక్ష్మి, ఇందిరానగర్ యూత్ సభ్యులు కల్లెబొయిన అరుణ్, కల్లెబొయిన వరుణ్, కల్లెబొయిన సందీప్,ఎర్రం యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'ఓసిల సింహగర్జన' బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



రాయపర్తి/డిసెంబర్ 27(మేజర్ న్యూస్ సూర్య): జనవరి 11 న హన్మకొండలోని ఆరట్స్ కళాశాల మైదానంలో జరిగే ఓసిల సింహ గర్జన సభకు ఓసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మైలారం గ్రామంలో ఓసిల సింహగర్జన మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఓసిలకు జరుగుతున్న అన్యాయా లను ప్రజల ముందుకు తీసుకువచ్చేందుకు ఓసిల సింహగర్జన బహిరంగ సభ ఒక చారిత్రాత్మక కార్యక్రమంగా నిలవనుందని అన్నారు.ఓసిల ప్రజల స్వాభిమానం, హక్కుల సాధన, ప్రాంతీయ అభివృద్ధి కోసం ఈ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ, రాష్ట్ర స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు



చేయాలని అలాగే ఓసి ఈడబ్ల్యూఎస్ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓసి లు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్, ఓ సి జె ఎస్ సి రాష్ట్ర సలహాదారులు రావుల నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మండల బాధ్యులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం మైలారం అధ్యక్షులు రాజిరెడ్డి, తుమ్మ భూపాల్ రెడ్డి, బొమ్మినేని బుచ్చిరెడ్డి, లేత ఆకుల సుధాకర్ రెడ్డి, బొమ్మినేని రాజిరెడ్డి, ఐరెడ్డి వెంకటరెడ్డి, గోపిరెడ్డి, లాతాకుల సుమతి యాదవ రెడ్డి మాజీ సర్పంచ్, వైశ్య సంఘం అధ్యక్షులు సతీష్ శ్రీనివాస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాటారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## సర్పంచ్ పంతకాని సడవలి

## పారిశుధ్యం కోతుల బెడద నివారణకు చర్యలు



కాటారం, డిసెంబర్ 27, మేజర్ సూర్య న్యూస్: భూపాల్ పల్లి జిల్లాలో కాటారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని కాటారం సర్పంచ్ పంతకాని సడవలి అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య, కోతుల బెడద నివారణపై వార్డు సభ్యులతో చర్చించారు. గ్రామ అభివృద్ధికి వార్డు సభ్యుల సహకారం కావాలని కోరారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను వార్డు సభ్యులు సర్పంచ్ దృష్టికి తీసుకోవచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాటారం గ్రామాన్ని స్వచ్ఛ గ్రామ పంచాయతీగా మారుస్తానన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో సమస్యలు రాకుండా చూసుకుంటానన్నారు . గ్రామ అభివృద్ధి కోసం గెలిపించినందున తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. గ్రామం పారిశుద్ధ్యం, వీధి దీపాలు , త్రాగునీటి సమస్య, మురుకాలువలను పరిశుభ్రం చేస్తూ ప్రజలకు ఆహ్లాదకరంగా పాలన అందిస్తూ పరిపాలన కొనసాగిస్తామని తెలిపారు. కోతల బెడద నివారణకు దాతలు ముందుకు రావాలని సూచించారు. త్వరలో నూతన కమిటీని ఏర్పాటు చేసి కోతుల బెడద సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండ గొర్ల బానయ్య, పంచాయతీ కార్యదర్శి షేగీర్ ఖాన్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# కమిషనరేట్ లో పెరిగిన నేరాలు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 34,282 కేసులు నమోదు

## శాంతి భద్రతల పరిరక్షణే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యం

## వరంగల్ కమిషనరేట్ పరిధిలో నియంత్రణలో నేరాలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ, డిసెంబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో నియంత్రణలో నేరాలు ఉన్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శనివారం భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో వరంగల్ సిపి వరంగల్ పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదిక బూ 2025 సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాంతి భద్రతలకు సంబంధించి నివేదికలోని వివరాలను వెల్లడిస్తూ గత ఏడాదితో పోలిస్తే 0.53 శాతం స్వల్పంగా నేరాల పెరిగిందని గత ఏడాది 14,412 కేసులు నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం 2025లో 14,456 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. నమోదు అయిన నేరాల్లో హత్య చేసిన దోపిడి కేసులు 4,దారి దోపిడీ 3, దోపిడిలు 16 కేసులు, దొంగతనాలు 355 కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు. హత్యలు 36, మానభంగాలకు సంబంధించి గత ఏడాది 145 కేసులు నమోదు కాగా ప్రస్తుతం సంవత్సరంలో 132 కేసులు నమోదు కాబడ్డాయని వీటితో పాటు వరకట్న మరణాలు, డొమెస్టిక్ నేరాలు, తగ్గు ముఖం పట్టగా, పోక్సో కేసులు గత ఏడాది 364 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 405 కేసులు నమోదు అయినట్లు పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.మహిళలపై నేరాలు తగ్గు ముఖం పట్టాయని గత ఏడాదితో పోలిస్తే 1504 కేసులు నమోదు కాగా, ప్రస్తుతం కేవలం 1453 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగిందన్నారు. దీనితో మొత్తం మీద 3.6శాతం మహిళలపై నేరాలు తగ్గు ముఖం పట్టాయని పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈఏడాదిలో 195 కేసుల్లో మొత్తం 482మందిని అరెస్టు చేయడంతో పాటు వీరిని నుండి 8.62 కోట్ల విలువగల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోగా ఇందులో 1700 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. చోరీలకు సంబంధించి ఏడాదిలో మొత్తంలో దేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 14 గ్యాంగ్లకు సంబంధించి, 33కేసులకు సంబంధించి 52 మంది నిందితులను అరెస్టు చేయగా ముఖ్యంగా సిసిఎస్ విభాగం 84 చోరీ కేసుల్లో మొత్తం 79 లక్షల రూపాయల విలువ చోరీ సోత్తును పోలీసులు తిరిగి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ట్రాఫిక్ కేసులకు సంబంధించి ఈ ఏడాది 1424 కేసుల్లో 430 మంది మృతి చెందగా, 1446 మంది తీవ్రంగా గాయపడ్డారని, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 34,282 కేసులు నమోదు కాగా ఇందులో 887 మంది జైలు శిక్ష పడినట్లు పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ కు సంబంధించి 630 కేసులు నమోదు అయినట్లు సిపి తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 6040 కేసులు పరిష్కారం కాగా ఇందులో 2573 మందికి శిక్షలు ఖరారు కాబడ్డాయి. ఇందులో ప్రధానంగా 16 మందికి జీవితఖైదు శిక్ష పడగా, మరో ముగ్గురికి 20 సంవత్సరాల జైలు శిక్ష పడినట్లు తెలిపారు. గతే ఏడాది కంటే మూడు శాతం అధికంగా నేరస్తులకు శిక్షలు విధింబడ్డాయని, ప్రధానంగా నేరాల నియంత్రణలో టాస్కోఫోర్స్ పోలీసుల పనితీరు అభినందనీయమని, ఈ విభాగం వివిధ నేరాలకు సంబంధించి మొత్తం 418 కేసుల్లో 978 మంది అరెస్టు చేయడంతో పోటు సూమారు 14.80కోట్ల రూపాయల స్వామగ్రి స్వాధీనం చేసు కున్నట్లు పోలీస్ కమిషనర్ వెల్లడించారు. రాబోవు నూతన సంవత్సరంలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సహకారం తో నేరాల నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శాంతి భద్రతల పరిరక్షణే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని సిపి తెలిపారు. కార్యక్రమములో డిసిపిలు రాజమహేంద్రనాయక్,కవిత,ఏ.ఎస్పీ చేతన్, అదనపు డిసిపి రవి, ప్రభాకర్, శ్రీనివాస్తో పాటు, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు,ఆర్.ఐలు పాల్గొన్నారు.

# దేవాలయాలు సామాజిక సేవకు నిలయాలుగా మారాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### కొడవటంచలో పూజారుల వసతి గృహం, అన్నదాన సత్రాల ప్రారంభం

### రేగొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు శ్రీకారం



రేగొండ, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సామాజిక సేవకు నిలయాలుగా మారాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి ఆలయంలో ఎస్డీఎఫ్ నిధులు రూ.90 లక్షలతో నూతనంగా నిర్మించిన పూజారుల వసతి గృహం, అన్నదాన సత్రాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పూజారుల సౌకర్యార్థం వసతి గృహం ఏర్పాటు చేయడం అభినందనీయమని, భక్తులకు అన్నదానం అందించే సత్రాల ద్వారా సేవాభావం మరింత పెరుగుతుందన్నారు. ఆలయాల అభివృద్ధి, పూజారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సదుపాయాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**

అనంతరం రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత, రంగయ్యపల్లి గ్రామ వాస్తవ్యులు పుల్లూరి బాపురావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే జీఎస్సార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం క్రీడలు, యువత అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. యువత చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య, ఆలయ ఈవో మహేష్, ఆలయ చైర్మన్ భిక్షపతి, పలువురు జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట సమగ్రాభివృద్దే లక్ష్యం

### ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

### విజయవంతమైన రెండేళ్ల ప్రజాపాలన విజయోత్సవ సభ

### ఎమ్మెల్యే మురళీ నాయక్ కు అపూర్వ స్వాగతం పలికిన శంతన్ రామరాజు




మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి డిసెంబర్ 27,మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట సమగ్రాభివృద్దే తన లక్ష్యమని శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి 9వ. వార్డు శ్రీరాం నగర్ బిసి కాలనీలోని 'రెండేళ్ల ప్రజాపాలన విజయోత్సవ సభ' జరిగింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు శంతన్ రామరాజు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మురళి నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు హారతులు పట్టి, బాణాసంచా కాల్చి, డ్రోన్ తో పూలమాల వేసి అపూర్వ స్వాగతం పలికారు. కార్యకర్తలు పూల వర్షం కురిపించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం పురోహితునితో ఆశీర్వచన కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే మురళి నాయక్ చేసిన అభివృద్ధిపై శంతన్ రామరాజు రూపొందించిన డ్యాకుమెంటరీని వీక్షించారు. శంతన్ రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పట్టణాధ్యక్షులు ఘనపురపు అంజయ్య, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఓం మదన్ లోయ, యూత్ ప్రెసిడెంట్ అజ్మీరా సురేష్ నాయక్, శనిగపురం మాజీ సర్పంచ్ రామరాజు బిక్షపతిలు అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ గత పదేళ్ళలో జరగని అభివృద్ధి ఈరెండేళ్ల ప్రజాపాలనలలోనే జరిగిందన్నాడు. ప్రజా దీవెనలతో నియోగవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. తాను గెలిచినకాంచి నియోజకవర్గంలోని అన్ని మండలాలు తిరుగుతూ కార్యకర్తల కష్టనష్టాలను తెలుసుకుంటూ ఆయా ప్రాంతాలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని అన్నాడు. ఈరెండేళ్లలో వెయ్యికోట్ల నిధులు తేవడమే కాకుండా మరో వెయ్యికోట్లు ప్రతిపాదనలలో ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆరు గ్యారంటీల్లో భాగమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఉచిత విద్యుత్తు,ఐదొందలకే గ్యాస్ బండ, సన్నబియ్యం, సన్నొడ్లకు బోనస్ లాంటి



పథకాలు మనుకోటలో విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. మూడువేల అదనపు ఇండ్ల నిర్మాణంతో పాటు అన్ని వర్గాల పేద ప్రజలకోసం సమీకృత పాఠశాలను తెచ్చానన్నారు. మానుకోటలో అండర్ డ్రైనేజీ, బతుకమ్మ ఘాట్, బంధం చెరువు, కూడళ్ల సుందరీకరణ త్వరలో పూర్తి చేస్తామన్నాడు. 450కోట్లతో సబ్ స్టేషన్లు, రోడ్ల నిర్మాణం చేస్తున్నామన్నారు. అసంపూర్తిగా నిలిచిన ప్రభుత్వ మెడికల్ కాలేజీకి కోట్లాది అదనపు నిధులు సమీకరించి అన్ని హంగులతో ప్రారంభించానని అన్నారు. నూతన పీహెచ్ సిలు, గ్రంధాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పాడు. ఈప్రాంత అభివృద్ధి, యువత ఉపాధి కోసం మెగా రైల్వే మెయింటనెన్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నాడు. 908కోట్ల ఈ ప్రాజెక్టుకు 409ఎకరాల ప్రభుత్వ భూమిని సమకూర్చినట్లు తెలిపారు. వచ్చే మూడేండ్లలో అభివృద్ధి కొత్తపుంతలు తొక్కుతుందని అన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడాలేని విదంగా ఈవిజయోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శంతన్ రామరాజును ప్రత్యేకంగా అభినందించారు. తర్వాత 9వ. వార్డుకు చెందిన వివిధ రంగాల్లో పనిచేసిన వారికి శాలువా బొకేతో ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం జరిగింది. అనంతరం పార్టీ శ్రేణులు మురళి నాయక్ కు శాలువాతో ఆత్మీయ సన్మానం నిర్వహించారు.ఈకార్యక్రమంలో కమ్మగాని కృష్ణమూర్తి, గండు మురళి, నాసర్, నీరుటి సురేష్ నాయుడు, చలమల్ల నారాయణ, సిందూర్ వీరు, కిసాన్ పరివార్ తోట శ్రీను, చిదిరాల ఉమాశంకర్, జంగిలిగొండ సర్పంచ్ గుండెల రెనుకరాజు, సన్మానం అందుకున్న వారిలో కర్ణావత్ వెంకన్న, శ్యామల్ రావు, ఉమ్మగాని అరుణ్ కుమార్, దేశెట్టి చంద్రశేఖర్, బాణాల వీరయ్య, కాంపాటి సుధాకర్, వేల్పుల లక్ష్మణ్, డ్రోణ్ తో ఆధునిక వ్యవసాయం చేస్తున్న కుంట అమృతతో పాటు చెన్నూరి విజయలక్ష్మి, లకావత్ పద్మ, భూక్య లక్ష్మీ, వీరమల్ల మురళి, గంగాధరి బాలరాజు, కోలా సత్యం, నిమ్మల నాగరాజు, ఉస్మాన్, కృష్ణ, కొయ్యల అనిల్, మేనక రామరాజు, కరాటే ఖాజా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి

### అధికారులు సమన్వయం చేసుకోవాలి
### ప్రజా ప్రభుత్వం లో ప్రజాభిష్టం మేరకే అభివృద్ధి
### రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మరిపెడ,డిసెంబర్ 27,మేర్ న్యూస్(సూర్య):ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతుల కల్పన అభివృద్ధి పనులు చేపడుతున్నామని, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చేపట్టిన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో టిఎఫ్ యు ఐ డి సి నిధుల నుంచి మంజూరైన రూ.6.50 కోట్ల అభివృద్ధి పనులను రాష్ట్ర సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి,మానుకోట ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రు నాయక్ లతో కలిసి ప్రారంభించారు. తొలుత ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి పోగులేటికి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మరిపెడ గ్రామంలోని గుండేపూడి రోడ్డు నుంచి మరిపెడ కమాన్ బజార్ వరకు రూ.50 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం సెయింట్ అసిస్టెంట్స్ వద్ద రూ.75లక్షల రోడ్డు,డ్రైనేజీ పనులకు, కార్గిల్ సెంటర్ నుంచి పార్కు రోడ్డు వరకు రూ.4కోట్లతో రోడ్డు వెడల్పు,ఇరువైపులా జాతీయ రహదారిపై స్ట్రాంగ్ డ్రైనేజీ,బస్టాండు ఎదురుగా రామా విలాస్ బజారులో రూ.1.25కోట్లతో సీసీలు డ్రైనేజీలు మొత్తం మరిపెడ మున్సిపాలిటీలో రూ.6.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని,ప్రజల సౌకర్యార్థం చేపట్టిన కార్యక్రమాలను అధికారులు సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ములుగు జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్,జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెళ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి,పిఎసిఎస్ మాజీ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి,జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, మూడు మండలాల ఇంచార్జ్ కాలం రవీందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష, మాజీ సర్పంచ్ పానుగోతి రాంలాల్,నాయకులు కొంపెల్లి సురేందర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ విజయ ఆనంద్,కాంట్రాక్టర్లు రాజు,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ఓటమి తాత్కాలికమే

### సేవా సంకల్పం శాశ్వతం
### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: ఓటమి తాత్కాలికమేనని ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం గొప్పదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఇటీవలే జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఆత్మకూరు మండలం అగ్రంపాడ్,అక్కంపేట, నాగయ్యపల్లి,పెద్దాపూర్,కటాక్షపూర్,హౌస్ బుజుర్గ్,ఆత్మకూరు, గుడెప్పాడ్ గ్రామాలలో ఓటమిపాలైన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను చల్లా పరామర్శించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుత ఎన్నికల్లో గెలుపు,ఓటములు సహజమని, ప్రజల కోసం పనిచేయాలనే సంకల్పం మాత్రం ఓటమితో ఆగిపోదని పేర్కొన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా, గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన అభ్యర్థులు ప్రజల మనసుల్లో ఇప్పటికే గెలిచారని అన్నారు. స్వల్ప తేడాతో ఓటమిపాలైనప్పటికీ, భవిష్యత్తులో ప్రజల మద్దతుతో మరింత బలంగా ముందుకు సాగాలని నాయకులకు ధైర్యం చెప్పారు. పార్టీ ఎప్పుడూ కార్యకర్తలు, నాయకుల వెంట ఉంటుందని, రానున్న రోజుల్లో గ్రామ సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పోరాడతామని తెలిపారు. ఓటమిపాలైన అభ్యర్థులు నిరుత్సాహానికి లోనుకాకుండా ప్రజల మధ్యే ఉండి సమస్యల పరి ష్కారానికి కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: నిర్మాణంలో ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ చాంబర్లో ఇన్నర్ రింగ్ రోడ్ అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నగరాభివృద్ధిలో భాగంగా ఖిలా వరంగల్, ఉర్సు, ఎనుమాముల, గొర్రెకుంట ప్రాంతాల మీదుగా నిర్మాణంలో ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. ప్రాజెక్టు కారణంగా భూమి కోల్పోయిన భూ నిర్వాసితులకు నష్టపరిహారం త్వరితగతిన చెల్లించేలా చర్యలు చేపట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి, సంబంధిత అధికారులను ఆదేశించారు.భూ సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా, నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్ పూర్తి కావడం ద్వారా నగర ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు సమగ్ర నగరాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.సమావేశంలో ఆర్డీఓ సుమ, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో విశ్వ ప్రసాద్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రబీలో రైతులకు యూరియా కష్టాలు

### యాప్ లో యూరియా బుక్ చేసుకునేందుకు రైతులు ఇక్కట్లు

### కాంప్లెక్స్ పురుగుమందు లింకు

నడికుడ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం తో పాటు పరకాల ప్రాంతంలో యాసంగి సీజన్లో రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. వర్షాకాలంలో పత్తి పంటతో నష్టపోయిన రైతాంగం యాసంగి పంటగా మొక్కజొన్నలు పరకాల ప్రాంతంలో భారీగా వేశారు. మొక్కజొన్న విత్తనం నాటుకొని నెల రోజులు కావడం మూలంగా మూలంగా రైతులు యూరియాను విరివిగా వాడుతారు. మొక్కజొన్న పంట ఎక్కువగా పెరగాలంటే ఏ దశలో ఏరియా అవసరం ఉంటుంది. దాంతో రైతులు యూరియా బస్తాలకు నడికుడ మండల వాసులకు సమీప ప్రాంతమైన పరకాల గ్రామాల్లో గల ఎరువుల పురుగుమందుల దుకాణాల వద్దకు యూరియా కోసం వెళ్తే వ్యాపారస్తులు రైతులకు అవసరమైన పురుగు మందులు కాకుండా వారి వద్ద ఉన్న పురుగు పురుగు మందులు తోపాటు కాంప్లెక్స్ ఇతర బస్తాలని లింకు పెడుతూ అమ్మకాలు సాగిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు తమ మొక్కజొన్న పంటలను కాపాడుకునేందుకు వారికి అవసరం లేకున్నప్పటికీ వ్యాపారస్తుల వద్ద లింకు పెట్టినవి కొనుగోలు చేసి ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### యూరియా కోసం యాప్ లో నమోదు చేసుకుంటేనే యూరియా బస్తాలు

పంటలను పండిస్తున్న రైతులు అందరూ చదువుకున్నవారు కాకపోవడం వారికి ఆన్లైన్లో యాప్ లో యూరియా బస్తాలను నమోదు చేసుకోవడం ఇబ్బందిగా మారిందని రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా యూరియా బస్తాలు కొనుగోలు చేయాలంటే తమకు అనేక ఇబ్బందులు ఏర్పడుతుందని వారు ఆందోళన చెందుతున్నారు. రైతుకు సంబంధించి వ్యవసాయ పట్టాదారు పాసుబుక్ ఉండాలి వారి ఫోన్ నెంబరు ఆధార్ కార్డుతో వ్యవసాయ పట్టా పదాలు పాస్బుక్కు లింకు ఉన్న రైతులకు మాత్రమే ఓటీపీ వస్తుందని ఆ వివరాలు యాప్ లు అడుగుతుందని దాంతో తమకు యూరియా దొరకని పరిస్థితి నెలకొంది అని రైతులు తెలుపుతున్నారు. సందర్భంగా పలువురు రైతులు




మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాలుగా తమ వ్యవసాయం చేస్తున్నామని ప్రస్తుతం వస్తున్న యూరియా కొరత గతంలో ఎన్నడు చవిచూడ లేదని తమ పంటలను కాపాడుకునేందుకు ఏరియా కోసం నాన్న అగచాట్లు పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పాలకులు అధికారులు కొరత లేదంటున్నారు

పాలకులు అధికారులు యాసంగి పంటకు సంబంధించిన యూరియా ఎలాంటి కొరత లేదని రైతులందరికీ అందుబాటులో ఉంచామని చేస్తున్న ప్రకటనలు ప్రకటనకే పరిమితం అవుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. యూరియా కోసం పట్టణాలకు వెళ్తే వ్యాపారస్తులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని పరపతి ఉన్న వారికి మాత్రమే యూరియా దొరుకుతుందని పరపతిలేని సామాన్య రైతులకు యూరియా దొరకాలంటే అధిక ధరలు లేదా వ్యాపారస్తులు పెట్టే లింకు వస్తువులు కూడా కొనుగోలు చేయవలసిన పరిస్థితి నెలకొంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం పాలకులు రైతులకు అవసరమైన యూరియా గ్రామాలలో ఎలాంటి లింకులు లేకుండా అందించాలని రైతు రైతు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# విబిజి రామ్ జి బిల్లును వెంటనే రద్దు చేయాలి



జఫర్ గడ్, డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: దేశంలో అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని, విబిజి రామ్ జి బిల్లును మార్పిందన్నారు. వెంటనే ఈ బిల్లును రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుమన్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ నాటి యూపీఏ ప్రభుత్వం 2005 సంవత్సరంలో వామపక్షాల మద్దతుతో తీసుకువచ్చిన, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని, బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి, చట్టాన్ని నీరుగారిచేందుకు చూసిందన్నారు. నూతన బిల్లు ద్వారా దేశంలో కోట్లాదిమంది పేదలకు ఉపాధి కరువవుతుం దన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు రాష్ట్రాలకు 90% ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రాలు అప్పుల ఊబిలో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు పథకాన్ని డబ్బులు కట్టించే పరిస్థితి లేదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి డబ్బులు కేటాయించక క్రమేపైన ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసి కూలీల పొట్టలు కొట్టే పరిస్థితి తీసుకొస్తుందన్నారు. దీనిని సిఐటియు, రైతు వ్యవసాయ కార్మిక ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని, వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. వెంటనే కేంద్ర బిజెపి ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన విబిజి రామ్ జి బిల్లును ఉపసంహరించుకొని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతున్నారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం అత్యంత దారుణం. దేశ ప్రజలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశమంతట పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సిపిటి మండల కన్వీనర్ గుండెబోయిన రాజు, మండల నాయకులు కాట సుధాకర్, సాకి నరసింగం, వేల్పుల రవి, చిరంజీవి, చెదలు శేఖర్, తాటికాయల రేణుక, రైతు సంఘం నాయకులు వడ్లకొండ రాజు, భాష, మాత్మ గాంధీ జాతీయ ఉపాధి ఫీల్ అసిస్టెంట్లు రవికుమార్, రవి, ప్రభాకర్, హరిబాబు, రమేష్, రాజ్ కుమార్, ఉపాధి కూలీలు లావణ్య, పిచ్చమ్మ, మొగిలి, యాకమ్మ, కోమల తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు శుభాకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్ నాయకులు



గీసుగొండ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ తహసీల్దార్ ఎండీ. రియాజుద్దీన్ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.సన్మానించిన వారిలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన బోడకుంట్ల ప్రకాశ్,పోగుల యుగేందర్,మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావ్,నాయకులు చల్లా వేణుగోపాల్ రెడ్డి,సిరిసే శ్రీకాంత్, అంకిత నాగేశ్వర్ రావు ఉన్నారు.

## కొయ్యూరులో ఘనంగా విజయోత్సవ ర్యాలీ



మల్హర్, డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల విజయోత్సవ ర్యాలీని శనివారం కొయ్యూరులో ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ లాకావత్ సవేందర్, 2వ వార్డు సభ్యులు ఎడ్ల మధుసూదన్,4వవార్డు సభ్యులు లాకావత్ లక్ష్మి తిరుపతి, 5వ వార్డు సభ్యులు కొలకాని రవళి ప్రశాంత్, 6వ వార్డు పంతకాని శివర్ధన్ లు విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొయ్యూరు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు అని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

### ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి



తాడ్వాయి డిసెంబర్ 27మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి అన్నారు.శనివారం మండలంలోని ఊరటం,బాసగూడెంలోని గొత్తికోయ గూడెం వాసులకు నిరు పేద వృద్దులకు గొత్తి కోయ వాసులకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు పేదలకు వృద్దులకు 150 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎవ్వరూ కూడ ఇబ్బంది పడకుండ ఉండేందుకు గొత్తికోయ గూడెం వాసుల అందించారు. వారి సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఏ సమస్యా ఉన్న తెలుపాలని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమరం శైలజ, సీనియర్ నాయకు రాలు సరిత,సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్, వార్డు మెంబర్ సభ్యులు దేవులపల్లి రాజయ్య ,చర్ప ధనర్జన్,గజ్జల స్వామి,చంద్ర శేఖర్ ,మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ , పులి గోపాల్ , యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జాలిగపు జంపన్న , గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

### ఆధ్యాత్మికం శాంతిని పెంపోందిస్తాయి

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు

మహాదేవపూర్ డిసెంబర్ 27: ఆధ్యాత్మిక కార్యక్రమాలు శాంతి ఐక్యతను పెంపోందిస్తాయని రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల శ్రీను బాబు అన్నారు. శనివారం మహాదేవపూర్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి పడి పూజ లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహాదేవపూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు చల్ల తిరుపతిరెడ్డి రమ దంపతుల చేపట్టిన అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమానికి ముఖ్య అతిధిగాదుద్దిళ్ల



శ్రీను బాబు హాజరైనారు. చల్ల రమ తిరుపతి రెడ్డి స్వగృహంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ లో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి ఐక్యత ను పెంపొందిస్తాయని శ్రీనుబాబు అన్నారు. అయ్యప్ప స్వామి పడి పూజా అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరిం



చారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, మహ దేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్, తో పాటు సుధాకర్, బాపురెడ్డి, గుడాల శ్రీనివాస్, సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి, అశోక్, రమేష్, అశ్రర్, నయీమ్, నాగరాజు, సంతోష్, రవి, శ్రీనివాస్, సాంబయ్య, వంశీ, రవిచందర్, వెంకట రమణ, అయ్యప్ప భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్

### నూతన సర్పంచ్ దిడ్డి మోహన్ రావు

తాడ్వాయి డిసెంబర్ 27మేజర్ న్యూస్ సూర్య : మృతుల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని కాటాపూర్ నూతన సర్పంచ్ దిడ్డి మోహన్ రావు అన్నారు. శనివారం మండలంలోని కాటపూర్ గ్రామానికి చెందిన పల్లెర్ల నరసింహ చారి,దానక ఆదాలు, ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాలకు పరమర్శించి 50 కేజీల బియ్యం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకుర్తి బాబు,సీనియర్ నాయకులు పులి రాజు, కందకట్ల సాంబయ్య,యూత్ నాయకులు తడక హరీష్ ,గంగెల్లి విజయ్, తడక సాయి, ఎల్పీ వెంకటేష్, ఎల్ పి అనిల్, కర్ణాకర్ సురేష్, సందీప్,టిఆర్ఎస్ పార్టీ తాడ్వాయి మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బందెల తిరుపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మానం



మహదేవపూర్ డిసెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ తుంగల శ్రీజలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచు ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు వారు అభినందనలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిటికేసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు నర్సిన కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి ముక్తి మనోజ్, కోశాధికారి ఇమ్మడి జగదీశ్వర్, సహాయ కార్యదర్శి కలికోట మహేష్, కలికోట వరప్రసాద్, చిటికేసి చక్రధర్, సిరిపురం శ్రీనివాస్, శివనాద్రి ప్రదీప్,బస్సు మురళి. ధనుంజయ్. శ్రీమన్నారాయణ,సామ పుల్లయ్య, చిటికెసి శ్రీధర్, కృష్ణ,తో పాటు పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# మేడారంలో కోళ్ల షాపుల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

### ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా

తాడ్వాయి డిసెంబర్ 27మేజర్ న్యూస్ సూర్య: మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరలో కోళ్ల షాపులు ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి నున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిడిఏ ఎటూర్ నాగారం కార్యాలయంలో వచ్చే నెల జనవరి ఒకటో తారీకు నుంచి ఉచితంగా దరఖాస్తు ఫారాలు అందజేస్తామని తెలిపారు.ఆసక్తి కలిగిన వారు రూ,16,000 ల విలువగల డిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఏ పేరుతో తీసి దరఖాస్తుకు జత చేసి దరఖాస్తులో షరతులను అంగీకరిస్తూ జనవరి 15వ తారీకు సాయంత్రం 5 గంటల లోపు వరకు అందజేయాలని తెలిపారు. జనవరి 22న ములుగు పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో లేదా మేడారం ఐటిడిఏ క్యాంపు కార్యాలయంలో అర్హులైన వారికి లైసెన్సు అందజేస్తారని పేర్కొన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# నాయీ బ్రహ్మన సంఘం ఆధ్వర్యంలో వార్డు సభ్యుడు బొమ్మకంటి మధు కు సన్మానం

### తెలంగాణ నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు

### విజయగిరి సమ్మయ్య నాయీ



మల్హార్, డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మల్లారం గ్రామ ఒకటవ వార్డు సభ్యునిగా ఇటివల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బొమ్మకంటి మధు ను శనివారం తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయగిరి సమ్మయ్య నాయీ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయీ బ్రహ్మన ముద్దు బిడ్డ బొమ్మకంటి మధు అని అన్నారు. ఒకటో వార్డు సభ్యులుగా ఆదరించి గెలిపించిన మల్లారం వార్డు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు విజయగిరి రాజు నాయీ, ప్రదాన కార్యదర్శి అడ్డూరి తిరుపతి నాయీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి

### సర్పంచ్ తౌటం లక్ష్మి



చిట్యాల, డిసెంబర్ 27 మేజర్ న్యూస్: గ్రామంలోని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ తౌటం లక్ష్మి అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ పరిధిలోని 4వ, 5వ వార్డ్ లను సందర్శించారు. వార్డ్ లో ఉన్న ప్రతి సమస్యని పరిష్కార దిశగా డ్రైనేజీ నిర్మాణాలు, రోడ్ నిర్మాణలకు గ్రామ పంచాయతీ తీర్మానాలు చేసి అభివృద్ధి కి బాటలు చేస్తామని తెలిపారు. ప్రతి సమస్య పైన ద్రుష్టి పెట్టి సకాలంలో పనులన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో 4వ వార్డు సభ్యులు తౌటం వవీన్, 5వ వార్డు సభ్యులు ఎండీ సలీమ బేగం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ల జారీపై జీవో 252ను సవరించాలి

### టియుడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి గిరగాని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



నెక్కొండ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): అక్కిరిడిటేషన్ల జారీకి సంబంధించి ప్రజా ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన జీవో 252ను వెంటనే సవరించి జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం( హెచ్ 143) జిల్లా సహాయ కార్యదర్శి గిరగాని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమానికి నెక్కొండ నుంచి తరలి వెళుతూ గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. వర్కింగ్ జర్నలిస్టులతో పాటు డెస్క్ లో పనిచేస్తున్న జర్నలిస్టులు కూడా పత్రిక రంగంలో కీలక భూమిక నిర్వహిస్తారని కానీ ఈ రెండు వర్గాల మధ్య అసమానతలను నెలకొల్పే రీతిలో కొత్త జీఓ 252 ను ప్రభుత్వం జారీ చేసిందన్నారు. డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డులు ఇస్తామని ప్రకటించడం శోచనీయమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి, పత్రికాస్వేచ్ఛను గౌరవిస్తూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నూతన అక్రిడిటేషన్ల జారీ కోసం జీవో నం. 252ను తీసుకురావడం అభినందనీయమని ,ఈ జీవోలోని కొన్ని నిబంధనల వల్ల ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా అక్రెడిటేషన్లను కలిగి ఉన్న దాదాపు పది వేల మంది జర్నలిస్టులు తమ సదుపాయాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.గతంలో అమలులో ఉన్న జీవో నం.339 ప్రకారం సర్క్యులేషన్ అధికంగా ఉన్న పత్రికలకు 20 మంది కరస్పాండెంట్లకు, 20 మంది డెస్క్ జర్నలిస్టులకు, నలుగురు కెమెరామెన్లకు అక్రిడిటేషన్లను మంజూరు చేసేవారన్నారు. ప్రస్తుతం జీవో నం. 252 ద్వారా ఈ సంఖ్యను 12 మంది కరస్పాండెంట్లు, 12 మంది డెస్క్ జర్నలిస్టులకు, ముగ్గురు కెమెరా మెన్లకు తగ్గించడం జరిగిందన్నారు.. జిల్లా స్థాయిలో కూడా ఈ సంఖ్యను కుదించారన్నారు. అదే విధంగా మీడియం పత్రికలకు శాటిలైట్ చానళ్లకు కూడా గజనీయంగా కోత విదించారన్నారు.. గతంలో కేబుల్ చానళ్లకు సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా రాష్ట్ర స్థాయిలో 12 అక్రిడిటేషన్లు మంజూరు చేయబడేవన్నారు. ప్రస్తుతం వాటిని పూర్తిగా తొలగించే పరిస్థితులు నెలకొనడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్న దన్నారు.అలాగే టెలివిజన్ ప్రసారాలు జరుగుతున్న ప్రతీ జిల్లాలో గతంలో అక్రిడిటేషన్లను ఇచ్చేవారనీ ,ఇప్పుడు కేవలం 2 అక్రిడేషన్లు మాత్రమే ఇస్తామని పేర్కొనడం పలువురు అర్హులైన జర్నలిస్టులపై ప్రభావం చూపనుందన్నారు.ఇంతకు ముందు నియోజకవర్గం స్థాయి రిపోర్టర్లకు అక్రిడేషన్లు మంజూరు చేసేవారనీ , నూతన జీవోలో వాటిని పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. అదే విధంగా ఒక లక్ష జనాభా ఉన్న మండలానికి ఒక అక్రిడిటేషన్, అంతకంటే ఎక్కువగా జనాభా ఉంటే రెండవ ఆకికేషన్లను ఇచ్చే విధానం గతంలో అమలులో ఉండేదన్నారు.. ప్రస్తుతం జనాబా ఎంత ఉన్న ఒకటే అక్రెడిటేషన్ మాత్రమే ఇచ్చేలా నిబందన తీసుకురావడం అన్యాయమన్నారు.ముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ 'మీడియా కార్డు' పేరున విభజన తీసుకురావడం జర్నలిస్టు సమాజంలో తీవ్ర చర్చడు, అసంతృప్తికి దారి తీస్తుందన్నారు.. ఇది ప్రభుత్వ ప్రతిష్టకు కూడా భంగం కలిగించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ అసమానతలను తొలగించి అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు.

# నర్సరీల నిర్వహణ పటిష్టంగా చేపట్టాలి



### జెడ్పి సీఈవో రాంరెడ్డి

గీసుగొండ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామాల్లో నర్సరీల నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని వరంగల్ జిల్లా జడ్పీ సీఈఓ రాంరెడ్డి అధికారులను ఆదేశించారు.మండలంలోని కొనాయిమాకుల,ఊకల్ గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. నీడనిచ్చే మొక్కలు,పూల మొక్కలు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలను పెంచాలని,వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పశువుల షెడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని,నిర్లక్ష్యం కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాసులు,ఏపీఓ చంద్రకాంత్, ఈసీలు, టీఏలు,ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఎడపల్లి సర్పంచ్ ని సన్మానించిన దుద్దిళ్ల శ్రీను బాబు



మహాదేవపూర్ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన మోతే నీల రాణి సాంబయ్య, ఉప సర్పంచ్ గోగుల రాజ ముద్దుల కృష్ణను శనివారం రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. వార్డు సభ్యులు చేకూర్తి శేఖర్, కన్నూరి పద్మ రవి. మోతే నాగమణి సమ్మయ్య లకు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

### బండి స్వామి, మాజీ ఎంపిపి చింతల పల్లి మలహాల్ రావు



మల్హార్, డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన తిక్క చిన్నక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగ శనివారం తాడిచెర్ల మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ బండి స్వామి శనివారం మండల మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు తో కలిసి చిన్నక్క కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తూండ్ల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూక్య ధనుష్ ను అభినందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి/డిసెంబర్ 27(మేజర్ న్యూస్ సూర్య): మండలం లోని పన్యా నాయక్ తండా కు చెందిన బిఆర్ఎస్ నాయకురాలు భూక్య వసంతభాస్కర్ కుమారుడు భూక్య ధనుష్ అండర్ 20 స్టేట్, నేషనల్ కబడ్డీ పోటీలో గోల్ మెడల్ గెలిచి 2026 లో ఇండోనేషియా లో జరిగే ఇంటర్నేషనల్ కబడ్డీ లీగ్ లో అవకాశం సాధించాడు. ఈ సందర్భంగా ధనుష్ ను శనివారం హన్మకొండ లోని తన నివాసంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శాలువాతో సన్మానించి అభినందించారు. ధనుష్ ఉన్నత శిఖరాలను అధిరోహించి అన్ని రంగాలలో రాణించాలని మంచి గుర్తింపును తెచ్చుకోవాలని అన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలి

### టియుడబ్ల్యూజే ( హెచ్ 143) ఆధ్వర్యంలో ఆందోళన

### కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నిరసన

వరంగల్ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇచ్చి న్యాయం చేయాలని టీయూడబ్ల్యూజే (హెచ్ 143 )సంఘం ఆధ్వర్యంలో శనివారం జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు కోరుకొప్పుల నరేందర్, ప్రధాన కార్యదర్శి వాంకే శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. పలువురు రాష్ట్ర ,జిల్లా నాయకులు, వివిధ మండలాల నుండి తరలివచ్చిన జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి ఆర్ లెనిన్, రాష్ట్ర డెస్క్ జర్నలిస్ట్ ఫోరం కన్వీనర్ శంకేసి శంకర్రావు , జిల్లా అధ్యక్షుడు కోరుకొప్పుల నరేందర్ , ప్రధాన కార్యదర్శి వాంకే శ్రీనివాస్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నూతన అక్రిడిటేషన్ల జారీ కోసం జీవో నం.252ను తీసుకురావడం అభినందనీయమన్నారు అయితే, ఈ జీవోలోని కొన్ని నిబంధనల వల్ల ఇప్పటివరకు అక్రిడిటేషన్లు కలిగిన దాదాపు 10 వేల మంది రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు తమ అక్రిడిటేషన్లను కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.గతంలో అమలులో ఉన్న జీవో నం.239 ప్రకారం బిగ్ పేపర్లకు 20 మంది కరస్పాండెంట్లు, 20 మంది డెస్క్ జర్నలిస్టులు, 4 మంది కెమెరామెన్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేశారని తెలిపారు. అయితే






ప్రస్తుతం జీవో నం.252 ద్వారా ఈ సంఖ్యను 12 కరస్పాండెంట్లు, 12 డెస్క్ జర్నలిస్టులు, 3 కెమెరామెన్లకు తగ్గించడం జరిగిందన్నారు. డెస్క్ జర్నలిస్టులకు కూడా మీడియా కార్డుల పేరిట సంస్కరణలకు శ్రీకారం చుట్టే ప్రయత్నంలో ఉందన్నారు. వర్కింగ్ జర్నలిస్టులతో పాటు డెస్క్ జర్నలిస్టులు కూడా సమాచార సేకరణ, పత్రికలలో వార్తల ప్రచురణాల వరకు తమదైన విధి నిర్వహణను బాధ్యతలను నిర్వర్తిస్తున్నారన్నారు. ఇలా కీలకమైన రెండు వర్గాల నడుమ అసమాన తలను పెంచి పోషించే విధంగా ఈ జీవో ఉన్నదన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం జరిగే వరకూ తమ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వం కూడా జర్నలిస్టుల మనోభావాలను గౌరవించి జీవో 252 ను సవరించి అందరికీ న్యాయం చేయాలని కోరారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి విజయలక్ష్మి కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు చిలుముల సుధాకర్, తడక రాజనారాయణ, రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, వర్దెల్లి లింగయ్య గౌడ్,రాష్ట్ర కార్యదర్శి ఎన్.ఎస్ రావు,ఉమ్మడి జిల్లా నాయకులు కక్కెర్ల అనిల్, పొగాకుల అశోక్, దొంతి నవీన్ , గిరగాని శ్రీనివాస్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మస్కపురి సుధాకర్, ప్రధాన కార్యదర్శి హర్షం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు నట్టాల నివారణ మాత్రలు వేయించాలి

### సర్పంచ్ సుభాష్ చంద్రబోస్



జఫర్ ఘడ్, డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: పశువులకు నట్టల నివారణ మాత్రలు తప్పక వేయించుకోవాలని షాపల్లి సర్పంచ్ తాళ్లపల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. మంగళవారం మండల లోని తిమ్మాపూర్ గ్రామంలో పశువులకు ఉచిత నట్టల నివారణ శిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు శిబిరాన్ని ఉపయోగించుకుని పశువులకు డాక్టర్ నివారణ మాత్రలు వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది నరేష్ గ్రామస్తులు కుంట రమేష్ బక్క యాదగిరి మల్లేష్ జయంతు రాజకుమార్, యాదవ కులస్తులు పాల్గొన్నారు.

### నేడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావవేడుకలు

## ఘనంగా నిర్వహించాలి

### జిల్లా గ్రంథాలయచేర్మెన్ కోట రాజబాబు




మహాదేవపూర్ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: ఆది వారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు పిలుపునిచ్చారు. మహాదేవపూర్ బ్లాక్ పరిధిలోని మహాదేవపూర్, పలిమేల, కాటారం, మహాముత్తారం, మలహార్ మండలకేంద్రాల తోపాటు గ్రామ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహాదేవపూర్ బ్లాక్ పరిధిలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తమ తమ గ్రామాలలోపార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఏఐసీసీ, మరియు పీసీసీ ఆదేశానుసారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడమే కాక పథకాన్ని నిర్వీర్యం చేసిన బీజేపీ ప్రభుత్వం కుట్రలకు నిరసనగా అన్ని మండల కేంద్రాల్లో గ్రామాలలో మహాత్మా గాంధీ విగ్రహానికి లేదా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ధర్నాలు చేయాలని తెలిపారు.

## మహా జాతర ముగిసే వరకు ఇసుక లారీలను నిలిపివేయాలి

### మహా జాతర పనులు గిరిజన సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా పనులు

### సీతక్క కృషి చరిత్రలో నిలిచిపోతుంది

### ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్



తాడ్వాయి డిసెంబర్ 27మేజర్ న్యూస్ సూర్య : మేడారం మహా జాతర పూర్తి అయ్యేదాకా ఇసుక లారీలను నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు బోల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు.శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే భక్తుల రాక రోజు పెరుగుతున్నందున దైవదర్శనానికి వచ్చే భక్తులకు ప్రమాదాలకు గుర్రై వనదేవతలకు చెడు పేరు వస్తుందని ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు. కనుక ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఇసుక లారీలను నివారించుట వలనే ప్రమాదాలు తగ్గుతాయని చతిస్గడ్, మహారాష్ట్ర, భద్రాచలం చెర్ల, ప్రాంతాల నుంచి భక్తులు ఎటునాగారం మీదుగా మేడారం చేరుకుంటారు. హన్మకొండ పసర, నార్లాపూర్, మేడారం చేరుకుంటారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా లారీల నియంత్రణ లక్ష్యమని ఆయన అన్నారు.మేడారం జాతర అభివృద్ధి మంత్రి సీతక్క కృషి ఎనలేనిదని ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారని ఎంతో బాగున్నాయని గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలకు ఊట్టి పడే విధంగా పనులు చేయించడం ముఖ్యమంత్రి ప్రత్యేక చోరవ తీసుకోవడం పనుల అభివృద్ధి కోసం 250 కోట్లు ఖర్చు పెట్టడం 200 సంవత్సరాల వరకు ఈ పనులు అద్దం పడే విధంగా ఉండడం ఎంతో కృషి ప్రపంచంలోనే మేడారం రెండో కుంభమేళగా పేరుగాచిందని ఈ జాతరకు వచ్చిన భక్తులు క్షేమంగా చేరుకునే విధంగా ఉండాలని ఇప్పటినుంచే ఇసుక లారీలను నియంత్రణ చేపట్టాలని దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పవిత్ర క్రిస్మస్ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగునింపాలి

- ఏసుక్రీస్తు చూపిన బాటలో నడుద్దాం
- ఎస్సై పిల్లల రాజు
- పెద్దముప్పారం గ్రామ సర్పంచ్ కందిమల్ల భరత్ బాబు





కార్యక్రమంలో దంతాలపల్లి గ్రామ సర్పంచ్ పొన్నోటి బాలాజీ,డిప్యూటీ తహసిల్దార్ శ్రీలత,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు,పాస్టర్లు డేవిడ్,దానియేలు,ఏనన్న,ఆశీర్వాదం జీవన్,గోపయ్య,దేవకుమార్, నతానియేల్, జాన్సన్, ఫ్రాంక్లిన్,నోవా,వీరన్న,సోల్మాన్ రాజ్,నాయకులు బొల్లు వీరన్న,క్రిస్టియన్లు తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి, డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): పవిత్రమైన క్రిస్మస్ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలతో వెలుగు నింపాలని,ఏసుక్రీస్తు చూపిన బాటలో నడుస్తూ త్యాగ నిరతితో సమాజానికి మేలు చేయాలని స్థానిక ఎస్సై పిల్లల రాజు,పెద్దముప్పారం గ్రామ సర్పంచ్ కందిమల్ల భరత్ బాబు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని జేసీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి క్రిస్టియన్ లు చేసిన ప్రార్ధనలో,ప్రభుత్వం 110 మంది పెద క్రైస్తవులకు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ మతమైన విశ్వశాంతినే ప్రబోధిస్తుందని, శాంతియుత సహజీవనమే క్రిస్మస్ పండుగ మనకందించే సందేశమని తెలిపారు.జీసస్ ప్రవచించిన ప్రేమ,దయ, సేవా గుణాలతో సమాజం శాంతి సౌఖ్యాలతో వెల్లివిరియాలని పేర్కొన్నారు.క్రిస్టియన్ సంస్థలు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని,అన్ని మతాల సారం ఒకటేనని, మన దేశం భిన్నత్వంలో ఏకత్వంలా విభిన్న మతాల,కులాల సముదాయంతో ఉంటుందని, అందరు శాంతియుతంగా జీవించాలని కోరారు.



# ముగిసిన నెట్ బాల్ పోటీలు

కేసముద్రం,డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహిస్తున్న నెట్ బాల్ పోటీలు శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వాసుదేవ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.మూడో రోజు జరిగిన క్రీడా పోటీల్లో విజేతలుగా సీనియర్స్ విభాగంలో మహబూబా బాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానం కైవసం చేసుకోగా నారాయణపేట ద్వితీయ స్థానం దక్కించుకుంది. తృతీయ స్థానంలో నల్లగొండ,మహబూబ్ నగర్ జట్లు సంయుక్తంగా గెలుచుకున్నాయి. అదేవిధంగా స్త్రీల విభాగంలో మేడ్చల్ ప్రథమ స్థానం సాధించగా, మహబూబ్ నగర్ ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. రంగారెడ్డి, నల్గొండ తృతీయ స్థానం నక్కించుకున్నాయి. ఫాస్ట్ ఫైవ్ విభాగంలో పురుషులు మహబూబ్ నగర్ మొదటి స్థానం, ఖమ్మం ద్వితీయ స్థానం, కరీంనగర్, మేడ్చల్ తృతీయ స్థానం దక్కించుకున్నాయి.స్త్రీలు మేడ్చల్ ప్రథమం, ఖమ్మం ద్వితీయం, తృతీయ స్థానం రంగారెడ్డి అసిఫాబాద్,మిక్స్ డ్ విభాగంలో మేడ్చల్ ప్రథమ స్థానం, మహబూబ్ నగర్ ద్వితీయ స్థానం, మహబూబ్‌నగర్ ,నల్లగొండ తృతీయ స్థానం సాధించాయి.అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఏ జిల్లా డైరెక్టర్ మురళి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సక్రాం నాయక్, మహబూబాబాద్ జిల్లా నెట్‌బాల్ ప్రధాన కార్యదర్శి సురేష్, సంతోష్ రెడ్డి, ఎలేందర్, సదానందం, అనిల్ పాల్గొన్నారు.




## నెత్తిన ఇరుముడితోఅయ్యప్ప దర్శనానికి బయలుదేరిన స్వాములు






నెల్లికుదురు డిసెంబర్ 27 మేజర్ న్యూస్(సూర్య) 41 రోజులపాటుఅయ్యప్ప స్వామిమాల ధరించి నిష్టగాఉదయం సాయంత్రంచన్నీటి స్నానంఆచరించి శరణుఘోషతో, అయ్యప్ప స్వామి పూజలు, అభిషేకాలతో స్వామివారికి సేవచేసుకొనితరిస్తారు అయ్యప్ప స్వాములు. శనివారం మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో తొర్రూరు అయ్యప్ప ఆలయ పూజారి శివగురుస్వామిచే ఇరుముడిధరించి స్వామియే శరణమయ్యప్ప అంటూ కన్నెస్వామి,కత్తి స్వాములు, గురుస్వాములతోద్వారపూడిలోనిఅయ్యప్ప స్వామి ఆలయానికి పయనమయ్యారు. ఇరుముడి ధరించిన వారిలో గురుస్వామి సింగరం నాగేంద్ర ప్రసాద్(19),రమేష్(12)కత్తి స్వాములుదీక్షిత్, శేఖర్, భూషణ్, కిరణ్, రుక్విత్,నరేష్ కన్నెస్వామి, గురుస్వాములు భూతరాజు శీను,కాబట్టి కొమురయ్య, మల్లం యాకయ్య, మేకలమహేష్ ఉన్నారు.

## ఏసునాధుని జన్మదినం... మానవాళికి మహెూదయం

- క్రిస్మస్ క్రైస్తవులు జరుపుకునే ప్రియమైన పండుగ
- బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్





దంతాలపల్లి,డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): ఏసునాధుని జన్మదినం మానవాళికి మహెూదయం అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ అన్నారు.మండలకేంద్రంలోని చర్చిలో చర్చి ఫాదర్ బిషబ్ ఎలిశబాబు ఆధ్వర్యంలోశనివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.చర్చి బిషప్ ఎలిశబాబు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ వేడుకల్లో బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ పాల్గొని వారి ఆశీర్వాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులు నిర్వహించే పండుగలో అత్యంత ప్రియమైన పండుగ క్రిస్మస్ అన్నారు. క్రిస్మస్ పండుగను ఏసుక్రీస్తు జన్మించిన రోజుగా భావిస్తారని అన్నారు.కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు నకిరకంటి కొమురయ్య,సిద్దంకి జయరాములు, పంతం విజేందర్,తూర్పాటి వెంకన్న,బిజెపి జిల్లా నాయకులు దాసరి మురళి,దంతాలపల్లి మండల అధ్యక్షులు గుండగాని భరత్ గౌడ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో జిల్లా రైతులు ముందంజ

**- లింగాలఘణపూర్ మండలాల్లోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను సందర్శన**

**- అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్**







లింగాలఘణపురం డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు సులభంగా, పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతుందని అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షోలం , జిల్లా వ్యవసాయ అధికారి అంబిక సోని ఇతర వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జనగాం, లింగాలఘణపూర్ మండలాల్లోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను సందర్శించారు.యూరియా బుకింగ్ యాప్ ద్వారా జరుగుతున్న యూరియా విక్రయ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలి ంచారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ : జిల్లాలోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో యూరియా సంచులు సరిపడినంతగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే డీలర్లకు సూచనలు జారీ చేస్తూ, యాప్ ద్వారా బుకింగ్ ఐడి తో రైతు వచ్చిన వెంటనే ఎలాంటి ఆలస్యం చేయకుండా, తక్షణమే యూరియా విక్రయ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేశారు.బుకింగ్ ఉన్నప్పటికీ విక్రయంలో ఆలస్యం చేయడం లేదా పెండింగ్‌లో ఉంచద్దని హెచ్చరించారు. అదేవిధంగా రైతులు తాము సాగు చేస్తున్న పంటకు మాత్రమే, పంట దశను బట్టి అవసరమైన సమయంలోనే యూరియాను యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.రైతులందరూ యూరియా కొనుగోలుకు తప్పనిసరిగా యూరియా బుకింగ్ యాప్‌ను వినియోగిం చాలన్నారు.జిల్లాలో యూరియా కొరత లేదని, అవసరానికి అనుగుణంగా సరిపడిన నిల్వలు అందుబాటులో ఉంటాయన్నారు.డిజిటల్ సాంకేతికత ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడంలో, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంలో జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలు చేస్తున్న ఈ యాప్ ద్వారా రైతులు తమకు సమీపంలోని ఏ అధికారిక ఎరువుల విక్రయ కేంద్రం నుండైనా యూరియాను సులభంగా బుక్ చేసుకునే సౌకర్యం కలిగిందన్నారు.జిల్లాలో ప్రస్తుతం తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు లోనుకాకుండా యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చన్నారు.మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎరువుల డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.పంట దశను బట్టి అవసరమైన సమయంలో మాత్రమే యూరియాను బుక్ చేసుకోవాలన్నారు.మొత్తం సీజన్ అవసరాన్ని ఒకేసారి బుక్ చేసుకోవడానికి తొందర పడవద్దన్నారు.రైతులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు.ప్రత్యేకంగా గమనించదగ్గ విషయం ఏమిటంటే జనగాం జిల్లా రాష్ట్రంలోనే యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో ముందంజలో ఉందన్నారు.కేవలం 5 రోజుల వ్యవధిలో (22 డిసెంబర్ 2025 నుంచి 26 డిసెంబర్ 2025 వరకు) జనగాం జిల్లాలో మొత్తం 50,377 యూరియా సంచులు యాప్ ద్వారా బుక్ చేయబడటం రైతుల విశ్వాసాన్ని, యాప్ విజయాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోందన్నారు.



# ఐకెపి వివోఏల వేతనం పెంచాలి

**- రాష్ట్ర మంత్రి, సీఎం సలహాదారులు,ఎంపీకి వినతిపత్రం అందజేత**



కేసముద్రం,డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): ఐకెపి వివోఏల వేతనం పెంచాలని కోరుతూ శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి చొరవ తో ఐకెపి వివోఏ ల సంఘం మండల అధ్యక్షులు వత్సాల సాంబయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో ఐకెపి వివోఏ ల జీతాలపై పునరాలోచన చేస్తామని, విషయాన్ని హై కమాండ్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఐకెపి వివో ఏలు మాందాటి కళావతి, భూక్య నెహ్రూ నాయక్, తీగల సునీత ,చాగంటి శ్రీనివాస్, బాషమియా, పద్మ,విమల,హరిణి, సొల్లేటి కవిత, సంధ్య, లావణ్య సునీత, అనిత, లతా, రజిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు



కేసముద్రం,డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురంలోని శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయనున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.దేవస్థాన స్థల దాతలు,ధర్మకర్తలు,దాతలు ,పోషకులు, మహా పోషకులు,రాజ పోషకులు, దాతలు,ఏడుకొండల,విష్ణు పద విభాగాల భక్తులు, వారవార పుష్పదాతలు ఇతర దాతలు,ధనుర్మాస భక్తులు అందరూ పాల్గొని వైకుంఠ వాసుడిని ఉత్తర ద్వారం ద్వారా దర్శణం చేసుకోని సేవించు కోగలరని వారు కోరారు.

# భక్తిశ్రద్ధలతో శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు





లింగాలఘణపురం డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం సిరిపురం గ్రామంలో మాలధారణ చేసి, 41 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షను పాటించిన అయ్యప్ప స్వాములు నేడు శబరిమల యాత్రకు వాహనాల్లో బయలుదేరారు.ఈ సందర్భంగా తెల్లవారు జామున స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వామి కళ్ళెం వెంకటేష్ ఆధ్వర్యంలో భక్తులు “ఇరుముడి” కట్టుకుని మణికంఠుని నామస్మరణతో యాత్రను ప్రారంభించారు.ఈ యాత్రలో భాగంగా స్వాములు కేరళలోని పంబానదిలో పుణ్యస్నానాలు ఆచరించి, కఠినమైన అటవీ మార్గం గుండా ప్రయాణించి శబరిమల చేరుకుంటారు. అక్కడ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని నెయ్యి అభిషేకం చేయిస్తారు.ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వాములకు ఘనంగా వీడ్కోలు పలికారు. యాత్ర పొడవునా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు యాత్ర నిర్వాహకులు తెలిపారు.శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్వాములు, గురు స్వామీ బాలు,ఏలా బాలస్వామి, లారెన్స్, కళ్ళ వెంకటేష్, శ్రీనివాస్, రాజు, కృష్ణ, రాజయ్య, శ్రీనివాస్, రవి, తదితర స్వాములు ఉన్నారు.

## అనుచరుడు రాజా నాయక్ తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న చిలువేరు సమ్మి గౌడ్..





కేసముద్రం,డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాకు చెందిన వాంకుడోత్ రాజా నాయక్ తండ్రి వాంకుడోత్ బిచ్చ నాయక్ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తన అనుచరుడు రాజా ఇంటికి చేరుకొని బిచ్చ నాయక్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి ఆ భగవంతుని సన్నిధిలో వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,బాధితుడి కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం కల్పించారు. మృతుడి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని సమ్మయ్య గౌడ్ భరోసా కల్పించారు.కాగా తండా వాసులు ప్రతీ కుటుంబం అన్నీ పనులు మానుకొని బిచ్చా నాయక్ అంత్యక్రియల్లో పాల్గొనడం రాజా నాయక్ మంచి తనానికి నిదర్శనం.ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,రాజయ్య గౌడ్ రవి, సురేష్ నాయక్, బీల్యా నాయక్, తరుణ్,తండా వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గూడూరు లో మెట్రిక్ స్కాలర్ షిప్‌లపై అవగాహన సదస్సు



గూడూరు డిసెంబర్ 27 మేజర్ న్యూస్( సూర్య ): శనివారం జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాసరావు జిల్లాలోని 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న షెడ్యూల్ కులముల బాలబాలికలకు మండల కేంద్రంలోని (బాలుర) పాఠశాలలో ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి కే శ్రీనివాసరావు మాట్లాడుతూ 5 వ తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న షెడ్యూల్ కులముల బాలురకు సం. 1000/- షెడ్యూల్ కులముల బాలి కలకు రూ.1500/- మరియు 9,10 తరగతులు చదువుతున్న షెడ్యూల్ కులముల బాల బాలికలకు సాలిన 3500 /- (డేస్ స్కాలర్) రెసిడెన్షియల్ విద్యార్థిని విద్యార్థులకు రూ. 7000 / - ప్రభుత్వం స్కాలర్ షిప్ అందించనున్నట్లు మరియు 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలు కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వారు మాత్రమే అర్హులని అదేవిధంగా 9 వ తరగతి మరియు 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్నవారు అర్హులని . పూర్తి వివరాల కోసం, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గూడూరు గారు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ పార్టీ యూత్ అధ్యక్షుడిగా అజయ్ యాదవ్



పెద్దవంగర, డిసెంబర్ 27, (సూర్య న్యూస్): పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా కేశబోయిన అజయ్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పెద్దవంగర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎన్నికలలో వడ్డెకొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన యువ నాయకుడు కేశబోయిన అజయ్ యాదవ్ గ్రామ పార్టీ యూత్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, వడ్డకొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్, నాయకులు బండారి వెంకన్న, చట్టు యాకన్న,, బొల్లు స్వామి చరణ్, బొల్లు అరుణ్ కుమార్ యాదవ్, కొంతం స్వామి, రావుల సందీప్ గౌడ్, బిసు సునీల్, మాలే మోహన్ రావు, ముత్తినేని వెంకన్న, రావుల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఫీల్డ్‌అసిస్టెంట్ మృతి

### – రవీందర్ మృతి పై సంతాపం తెలిపిన ఎంపీడీవో సింగారపు కుమార్



నెల్లికుదురు డిసెంబర్ 27 మేజర్ న్యూస్(సూర్య) మండలకేంద్రానికి చెందిన బానోతు రవీందర్ ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తూ ఎన్నికల డ్యూటీ సమయంలోవిధి నిర్వహణలో భాగంగాబ్రెయిన్ స్ట్రోక్ రావడంతోవరంగల్ ఎన్ఆర్ఎస్ హాస్పిటల్‌లో చికిత్సపొందుతూ మెదడులో రక్తం గడ్డకట్టుకపోవడంతో వైద్యం చేసినప్పటికీ ప్రయోజనంలేక శనివారం మృతిచెందారు.ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపీడీవో సింగారపు కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మండల నాయకులు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## కేటిఆర్ సభకు తరలిన నాయకులు



దంతాలపల్లి, డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకుడు,మాజీ మంత్రి కేటీఆర్ సభకు మండల నాయకులు బారీగా తరలి వెళ్లారు.సభకు వెళ్లిన వారిలో సోషల్ మీడియా మండల అధ్యక్షుడు చిల్ల రామకృష్ణ, ఎరుకొండ సాయి,బొడ్లాడ గ్రామ శాఖ అధ్యక్షులు జెనిగల అశోక్,మాజీ ఎంపిటిసి చిట్టి మధుసూదన్ రెడ్డి,బరాస పార్టీ వార్డు సభ్యులు జెనిగల అంజయ్య,గౌరబోయిన మురళి, గువ్వ రోజా లక్ష్మయ్య,కొత్తపెల్లి మహేందర్,సందీప్, తెప్ప అశోక్,జెట్టి యాకయ్య,కొత్తపల్లి రాజు,తెప్ప వెంకన్న, యాకయ్య,నరసింహ చారీ తదితరులు ఉన్నారు.

## దర్గా షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





నడికూడ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : నడి కూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలోని మహమ్మద్ ఖాజా ఖాద్రి దర్గా యందు ఉర్సు షరీఫ్ అజాజ్ మదర్ షావలి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.సంప్రదాయ పద్ధతిలో ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు. అనంతరం చాధర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దర్గాకు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని,ఉర్సు షరీఫ్ అజాజ్ మదర్ షావలి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మతసామరస్యాన్ని కాపాడుతూ అందరికీ సమాన న్యాయం అందేలా చూస్తుందని అన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.దర్గా పరిసర ప్రాంతాలను పరిశీలించి,దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం ముస్తాలపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు స్వచ్ఛ ఇవం హరిత్ విద్యాలయ రేటింగ్(%ూఎం=% ) రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి శ్రీనివాస్ ని శాలువాతో ఎమ్మెల్యే గారు సన్మానించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మర్రి మిట్ట నూతన సర్పంచ్ బానోతు పున్నం చందర్



గూడూరు డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): గూడూరు మండలంలో జరిగిన స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచి విజయం సాధించిన సర్పంచ్ బానోత్ పున్నం చందర్ తన ప్రచారంలో ఇచ్చిన మేనిఫెస్టోలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలో ఆడబిడ్డ జన్మిస్తే 5116 లు ఇస్తానన్న మాట ప్రకారం శనివారం రోజు మర్రిమిట్ట గ్రామ పరిధిలోని బంధాల గడ్డ తండకు చెందిన బానోతు సింధు గణేష్ లకు బంగారు తల్లి జన్మించగా తెలుసుకున్న సర్పంచ్ స్వయంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మహబూబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చిట్టి తల్లికి 5116 వారి చేతికి అందించారు ఈ సందర్భంగా తల్లి సింధు మాట్లాడుతూ సర్పంచ్ పున్నం చందర్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకి గ్రామ కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వి రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటి సునీల్, గ్రామ పార్టీ నాయకులు సయ్యద్ కరీంపాషా, వాంకుడోత్ జగన్, వార్డ్ మెంబర్స్ జి భారతి,జెల్లీ రాకేష్,సైదులు, జి బాలు, సదయ్య వి వెంకన్న,టి రాజు, బందల వెంకన్న,మల్చూర్, యాకయ్య, చెన్న, సాగర్, పాల్గొన్నారు.

# మీడియా అక్రిడిటేషన్ జీవో 252 ను సవరించాలి

## - చిన్నపత్రికలపై జరుగుతున్న కుట్రను అరికట్టాలి
## - డెస్క్ జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 27 మేజర్ న్యూస్ : జనగామ: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీడియా అక్రిడిటేషన్ జీవో ఎం.ఎస్. నెం. 252 లోని లోపాలను సవరించాలని, గ్రామీణ జర్నలిస్టులకు మరియు చిన్న పత్రికలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని, డెస్క్‌జర్నలిస్టులకు మీడియా కార్డుల పేరిట జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జనగామ జిల్లా కమిటీ డిమాండ్‌చేసింది. ఈ మేరకు యూనియన్‌జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్‌ఆధ్వర్యంలో శనివారం జనగామ కలెక్టరేట్‌లో అడిషనల్‌కలెక్టర్‌పింకేష్‌కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి గొడ్డలిపెట్టుగా మారిన జీవో నెం. 252ను సవరించాలని కోరారు. దశాబ్దాలుగా వృత్తినే నమ్ముకుని బతుకుతున్న గ్రామీణ విలేకరులు, చిన్న పత్రికల ప్రతినిధుల పొట్టకొట్టేలా ఉన్న ఈ జీవోలోని నిబంధనలను ఎత్తివేయాలన్నారు. డెస్క్‌జర్నలిస్టులు, వర్కింగ్‌జర్నలిస్టులకు వేర్వేరు కార్డులంటూ విభజించు పాలించు విధానాన్ని మానుకోవాలన్నారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీలో టీఎస్ జేయూకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్‌ఈ విషయాన్ని కలెక్టర్, మంత్రి పొంగులేటి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను కార్తిక్, ఉపాధ్యక్షుడు గంగిశెట్టి మహేష్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు మాదంశెట్టి శివకుమార్, కార్యనిర్వహక కార్యదర్శి తుంగ కౌశిక్, కార్యవర్గసభ్యుడు అఫ్రోజ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



చెన్నారావుపేట డిసెంబర్ 27 మెజర్ న్యూస్ సూర్య : ఇటీవల చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన పిట్టల కట్టమ్మ అనారోగ్య కారణంతో మృతి చెందగా స్థానిక పార్టీ నాయకత్వం ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి శనివారం మృతురాలి కుటుంబ సభ్యులకు బీ ఆర్ ఎస్ నాయకుల ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని సహాయంగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఎన్నికల ఇంచార్జీ జున్నుతుల మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు గొడిశాల భవానీ మూడు రమేష్,మాజీ జెడ్పీ కో ఆప్షన్ ఎండీ రఫీ,మండల ఉపాధ్యక్షులు కుస్మ నరేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, శ్రీధర్ రెడ్డి,లక్క విజయ్ ,ములక సాంబయ్య,చింతకాయల నరేందర్, వసీం,కంప సారయ్య, కవి చారితదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుతో జీవాలకు ఆరోగ్యం

### - చిన్నమడూర్ గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్



దేవరుప్పుల డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామంలో పశు వైద్య, సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. జీవాల పెంపకందారులు తమ జీవాలకు ప్రభుత్వం వారు ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల మందు పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పశు వైద్యాధికారి వెంకటేశ్వర్లు కురుమ సంఘం అధ్యక్షులు వాసర్ల నర్సయ్య మొటికే వీరయ్య వాసర్ల యాదయ్య గొరిగే బాలనరసయ్య కేమిడి యాదగిరి కురుమ సంఘం పెద్దలు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేడ సోమనర్సయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఆర్షం మధుకర్

### - ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటాను
### - పేద ప్రజల గొంతుక అవుతాను
### - ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తాను.
### - బీఆర్ఎస్ ఎస్.వి జిల్లా నాయకులు అర్షం మధుకర్



ఆత్మకూరు డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): నీరుకుళ్ళ గ్రామ పంచాయితీ మొదటి వార్డు లో ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందిన వంగేటి రమక్క, దూపాటి సాంబయ్య,చిమ్మని లక్ష్మికాంత, కుటుంబాలను బిఆర్ఎస్వి జిల్లా నాయకులు,ఆర్షం మధుకర్ పరామర్శించారు. నిరుపేద కుటుంబం అయిన వంగేటి రామక్క మరణించడం చాల బాధాకరం వారి కుటుంబనికీ బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణి చేశారు . అర్షం మధుకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి సమస్యలు పరిస్కరానికి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటు పేద ప్రజల గొంతుక అవుతానని పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటానని అత్యంత నిరుపేదైనా వంగేటి రామక్క కుటుంబానికి తప్పకుండ ఇందిరమ్మ ఇల్లును ప్రభుత్వ అధికారులతో మాట్లాడి మంజూరు చేయిస్తానని తెలిపారు ఈ కార్యక్రంలో గ్రామ ప్రధాన కార్యదర్శి వంగేటి వేణు ,మాజీ వార్డ్ మెంబెర్స్ న్యాతని ప్రవీణ్ ,తుప్పరి రమేష్ ,నాయకులు తిరుపతి ,మహమ్మద్, అశోక్ ,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసీల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



కేసముద్రం,డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): జనవరి 11వ తేదీన వరంగల్ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్ నందు నిర్వహించు ఓసీల సింహగర్జన భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరుతూ శనివారం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఓసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్ రెడ్డి, కేసముద్రం ఓసి బాధ్యులు మర్రి రంగారావు,పొదిల నరసింహారెడ్డి,గోపాల మల్లారెడ్డి,మంచన శ్రీనివాస్,పొదిల నరసింహారెడ్డి, గాంతి వెంకట్ రెడ్డి, సంకెపల్లి శ్రీనివాస్ రెడ్డి, ముదిరెడ్డి రఘోత్తం రెడ్డి, చిల్లంచర్ల సతీష్,మారం సమ్మి రెడ్డి, కాంతాల వెంకట్ రెడ్డి, ఒంటెల ప్రభాకర్ రెడ్డి, భూమాటి పురుషోత్తం పాల్గొన్నారు.

## ఫైర్ సేఫ్టీ పై అవగాహన కల్పించిన ఫైర్ ఆఫీసర్ శ్రీరాములు

### - ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

కొడకండ్ల,డిసెంబర్ 27మేజర్ న్యూస్ (సూర్య) కొడకండ్ల మండల కేంద్రంలో ఫైర్ సేఫ్టీ పై హెూటల్ యజమానులకు, వ్యాపారస్తులకు,గృహ వినియోగ దారులకు ఫైర్ ఆఫీసర్ సి.హెచ్. శ్రీరాములు శనివారం అవగాహన కల్పించారు. వ్యాపారస్తులు ఫైర్ సేఫ్టీ సిలిండర్లు అందుబాటులో ఉంచుకో వాలని తెలిపారు.గ్యాస్ వినియోగించే పద్ధతులు,గ్యాస్ వాసన వచ్చిన, లీకైన తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివరించారు. క్రమం తప్పకుండా గ్యాస్ పైపును చెక్ చేసుకోవాలని, ఆరు నెలలకు ఒకసారి గ్యాస్ పైపును మార్చుకోవాలని, సిలిండర్ తీసుకున్నప్పుడు సీల్ తో పాటు వాచర్ సరిగా ఉందా లేదా చెక్ చేసుకోవాలని, రెగ్యులేటర్‌ను మూడు నెలలకు ఒకసారి పరిశీలించుకోవాలని వ్యాపారస్తులకు ప్రజలకు సూచించారు. ప్రమాదవశాత్తు ఏదైనా గ్యాస్ ప్రమాదాలు జరిగినచో 8712699348 నెంబర్ కు కాల్ చేయవలెనని తెలిపారు.


## ఉచిత నట్టల మందులను సద్వినియోగం చేసుకోవాలి

### - సర్పంచ్ దార రంజిత్..



చెన్నారావుపేట డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : శనివారం అమీనబాద్ గ్రామ పంచాయతీ పరిధిలో గొర్రెలు మేకలకు ఉచిత నట్టల మందులను గ్రామ సర్పంచ్ దార రంజిత్ పంపిణీ చేసారు.ఈ సందరరేగా సర్పంచ్ దార రంజిత్ మాట్లాడుతూ ఉచితంగా అందిస్తున్న నట్టల మందులను పశువుల కాపరులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సలహా మేరకు మందులను వాడాలని రైతులను కోరారు.ఈకార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బండి హరీష్,వెటర్నరీ డాక్టర్ హరీష్ రెడ్డి,అసిస్టెంట్ క ృష?వేణి,మాజీ సర్పంచులు సిద్ధన మల్లేశం,బండి బాలరాజు, మల్లికార్జున గొర్రెల మేకల పెంపక దారుల సంఘ అధ్యక్షుడు కదారి బీరయ్య, వార్డ్ మెంబర్ మురహరి,శంకర్ తదితరులు పాల్గొన్నారు..

# రామన్నగూడెం ఐకెపి సెంటర్ లో దళారుల దంద







## - నిర్వాహకులకు దళారులకు కొమ్ముకాస్తున్న అధికారులు

నర్సింహుల పేట సూర్య మేజర్ న్యూస్. రామన్నగూడెం ఐకెపిలో దళారుల దంద నిర్వాహకులకు దళారులకు కొమ్ముకాస్తున్న అధికారులు. శనివారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రం లో దళారుల కోసమే నిర్వహిస్తున్న చందంగా తయారయింది. ప్రభుత్వం రైతుల నుండి నేరుగా వడ్లు కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలనే గొప్ప ఉద్దేశంతో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో రైతులు హరిగోశపడుతుంటే కాంటాలుగాక మ్యాచర్ రాక వడ్లుపోసిన నాటినుండి కాంటాలు అయ్యి లారీకి ఎత్తే వరకు రైతు మాత్రం ఎదురు చూడాలి అదే దళారులు అయితే వెంటనే వడ్లను పోసి కాంటాలు చేసి లారీలలో ఎత్తి పంపిస్తున్న నిర్వాహకులు. బస్తాకు 10 నుండి 30 రూపాయలు దళారులతో ఒప్పందాలు చేసుకొని ఇప్పటికే మూడు లారీల వరకు పంపించినట్లు తెలుస్తుంది . శుక్రవారం సాయంత్రం దళారులు రహస్యంగా తీసుకొచ్చిన వడ్లను శనివారం రోజున చివరగా కాంటాలు పెట్టిన బస్తాలు పంపించే దశలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వద్దు అంటాంటే పోసిల్లు అనే విధంగా మాట్లాడుతూ దళారులను నిర్వాహకులను వెనకేసుకొచ్చే విధంగా తెలియజేయడం విడ్డూరంగా ఉంది. మిల్లర్లతో కుమ్మక్కై బస్తాలు వేయకుండా సదరు గ్రామ రైతు పేరులపై ఆన్లైన్ చేస్తూ మిల్లర్లు ఇచ్చే ముడుపులకు ఆనందపడుతూ ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తున్న వైనం . మండల అధికారులు ద ృష్టికి తీసుకువచ్చిన చూచి చూడనట్లు వదిలేస్తున్నారని రైతులు మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా మేల్కొని జిల్లా అధికారులు ఐకెపి నిర్వాహకుల పై అధికారులను పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఏపిఎం రాములును వివరణ కోరగా నాకు తెలియగానే వడ్ల కొనుగోలు కేంద్రం దగ్గరికి చేరుకొని ప్రైవేటు వ్యక్తులు పోసిన వడ్లను తిరిగి పంపించడం జరిగిందని ఇకపై వడ్ల కొనుగోలు కేంద్రంలో ప్రవేటి వ్యక్తుల వడ్లు పోసినట్టుగాని తెలిస్తే జిల్లా అధికారులకు తెలియపరుస్తానని హెచ్చరించారు.

# కేటీఆర్ కు మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు

దేవరుప్పుల డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచ్ ల ఆత్మీయ అభినందన సభ శనివారం మహబూబాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయగా ఆ యొక్క అభినందన సభకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నుండి మహబూబాబాద్ వెళుతున్న మార్గం మధ్యలో పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర వద్ద మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో కేటీఆర్ కు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు భారీ ఎత్తున పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. కేటీఆర్ బీఆర్ఎస్ శ్రేణులకు ప్రజలకు అభివాదం చేస్తూ మహబూబాబాద్ కు తరలి వెళ్లారు. కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి రెడ్డి బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు ఏఎంసీ మాజీ డైరెక్టర్ కూతాటి నరసింహులు నాయకులు గండిపెల్లి యాకయ్య నర్ర సోమశేఖర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు యువజన నాయకులు వంగ అర్జున్ ఉప్పుల సామ్రాట్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు అభిమానులు తదితరులు ఉన్నారు.





# సహకార సంఘం పెట్రోల్ పంపు క్రెడిట్ దారుల నుండి వసూళ్ళు చేసి బంకును కాపాడాలి

## - సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి..



చెన్నారావుపేట డిసెంబర్ 27మేజర్ న్యూస్ సూర్య చెన్నారావుపేట మండల కేంద్రంలోని పిఎసిఎస్ సహకార సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ పంపులో దాదాపు 50 లక్షల రూపాయలు కొంతమంది బడా బాబులకు,రాజకీయ నాయకులకు పెట్రోల్ బంకులో డీజిల్, పెట్రోలు ఖాతాల రూపంలో విక్రయించింది. ఇప్పుడు పాలకవర్గం రద్దు కావడంతో ఆ బాకీలను వసూలు చేసేది ఎవరని,సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి అన్నారు. బాకీలు వాసులు చేయనియెడల బంకు నష్టాల్లో కూరుకుపోవడం ఖాయమని ఇప్పటికైనా సంబంధిత ఉద్యోగులు వసూళ్లు చేయక పోతే బంకు ఉనికికే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా క్రెడిట్ చేసిన వ్యక్తుల పేర్లు ప్రకటించి వెంటనే ఉద్యోగస్తులంతా వసూళ్లకు పాల్పడకపోతే రైతులచే ఉద్యమాలు చేపడతామన్నారు.

# తీవ్ర గుండె సమస్యతో ఆసుపత్రికి వచ్చిన రోగికి మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో విజయవంతమైన చికిత్స



వరంగల్, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య, మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లోని వైద్యులు తీవ్రమైన గుండె సమస్యతో ఆసుపత్రికి వచ్చిన 47 ఏళ్ల రోగికి విజయవంతంగా చికిత్స అందించారు. ఛాతీ నొప్పి , శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చిన రోగికి గతంలో ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ , మధుమేహం, అధిక రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. గమనించదగ్గ విషయం ఏమిటంటే, ఈ రోగి కొన్ని రోజుల క్రితమే అదే ఆసుపత్రిలో కొరోనరీ యాంజియోగ్రఫీ చేయించుకున్నారు. అయితే లక్షణాలు మరింత తీవ్రంగా మారడంతో తిరిగి ఆసుపత్రికి వచ్చారు. తదుపరి పరీక్షల్లో అతనికి డబుల్ వెసెల్ కొరోనరీ ఆర్టరీ డిసీజ్ ఉండటంతో పాటు, ఎడమ ప్రధాన ధమనిగా పరిగణించబడే ఎల్ఏడీ ఆర్టరీలో 100 శాతం బ్లాకేజ్ ఉన్నట్లు గుర్తించారు. అదనంగా స్టెంట్ థ్రాంబోసిస్ కూడా ఉండటం వల్ల ఈ కేసు అత్యంత సంక్లిష్టంగా ప్రమాదకరంగా మారింది.అత్యవసర పరిస్థితిలో డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆర్, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ నాయకత్వంలో రోగికి తక్షణమే ఆధునిక గుండె చికిత్స చేపట్టారు. తీవ్రమైన ప్రమాదం ఉన్నప్పటికీ, వైద్య బృందం విజయవంతంగా ప్రైమరీ యాంజియోప్లాస్టీ నిర్వహించి, ఎల్ఏడీ ఆర్టరీలో డ్రగ్ ఎల్యూటింగ్ స్టెంట్ ను అమర్చడం ద్వారా గుండెకు రక్తప్రసరణను పునరుద్ధరించారు.చికిత్సకు రోగి మంచి స్పందన చూపించి, ఆరోగ్య పరిస్థితిలో స్పష్టమైన మెరుగుదల కనబరిచాడు. అతనికి యాంటీప్లేట్‌లెట్ థెరపీ, రక్తపోటు నియంత్రణ మందులు, స్టాటిన్లు, డయూరెటిక్స్ మరియు ఇతర సహాయక చికిత్సలు అందించారు. అంతర్గత వైద్య విభాగం, నెఫ్రాలజీ నిపుణులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందం రోగి సంరక్షణను సురక్షితంగా, సమగ్రంగా నిర్వహించింది.పూర్తి స్థిరత్వం సాధించిన అనంతరం, రోగిని డిశ్చార్జ్ చేసారు.ఈ సంఘటన అత్యంత సంక్లిష్టమైన మరియు ప్రాణాపాయ గుండె అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఆధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణులు , సమయోచిత నిర?యాల వల్ల రోగి ప్రాణాలు కాపాడబడినట్లు తెలిపారు.

# ఉచిత వైద్య కంటి శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకుల ర్యాలీ



నడికూడ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : వరికోలు గ్రామంలో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని దాన్ని విజయవంతం చేయాలని కోరుతూ వార్డు సభ్యులు బిఆర్ఎస్ నాయకులు వరి కోల్ గ్రామంలో వాడవాడ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నడి కూడ మాజీ వైస్ ఎంపీపీ చందా కుమార్ స్వామి సర్పంచ్ దొగ్గల చిట్టి కుమార్ ఉప సర్పంచ్ మురాల భుజంగరావు టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దైగా రాజు సీనియర్ టిఆర్ఎస్ నాయకులు పోచంపల్లి దేవేందర్ రెడ్డిలు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా వరికోలు గ్రామ నివాసి వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలో భాగంగా వరి కోల్ గ్రామంలో రాజకీయ పార్టీల అతీతంగా గ్రామస్తులందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రతి ఒక్కరు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ నట్టల మందును సద్వినియోగం చేసుకోవాలి

– సర్పంచ్ ప్రమోద్ రెడ్డి



భీమదేవరపల్లి, డిసెంబర్ 27(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందులను పశుపోషకులు సద్వినియోగం చేసుకుని, తమ జీవాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సూచించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు రైతులకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఏడి రఘుబాబు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో మొత్తం 2100 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగలక్ష్మి, నాగరాజు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడి నిర్మాణానికి సొంత ఖర్చులతో శంకుస్థాపన

– పెద్దతండా సర్పంచ్ గుగులోతు రాధా కోక్యా నాయక్





దేవరుప్పుల డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని పెద్దతండా గ్రామ సర్పంచ్ గుగులోతు రాధా కోక్యా నాయక్ తమ సొంత ఖర్చులతో దంతాల తండా కొత్త తండాలో దుర్గమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోత్ రాధా కోక్యా నాయక్ మాట్లాడుతూ సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటుపడతానని ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నానని అన్నారు. గ్రామానికి ఇచ్చిన హామీలను దశలవారీగా పూర్తి చేస్తానన్నారు. ప్రజా సమస్యలను తన సమస్యగా భావించి వారికి అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు ఐదేళ్లు తనకు పూర్తి సహకారం అందించాలని కోరారు. తనపై నమ్మకంతో సర్పంచిగా గెలిపించి మరింత బాధ్యత పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుగులోతు ఆశాజ్యోతి భగవాన్ చంద్రబాన్ పవన్ సింగ్ సందీప్ రవి రమేష్ చందర్ రాజు వీరన్న గుడి పూజారి రాజాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రిత్విక్ జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన నల్ల శ్రీరామ్



దేవరుప్పుల డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం, మొండి చింత తండాకు చెందిన భూక్యా మల్లేష్-అనిత దంపతుల కుమారుడు రిత్విక్ జన్మదిన వేడుకలకు హాజరై చిరంజీవిని ఆశీర్వదించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్,కాంగ్రెస్ నాయకులు బోనగిరి యాకస్వామి,లక్ష్మణ్ తండా సర్పంచ్ బానోత్ సుధాకర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు దంజు,దౌపాటి రవి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్,దౌపాటి నర్సయ్య,నల్ల అనిల్ కుమార్,బత్తిని నరసింహులు,బల్లి వేణు,ఎడవల్లి ప్రశాంత్, భూక్యా మల్లేష్,గ్రామ వార్డ్ సభ్యులు పకీర,భూక్యా అనిల్, బానోత్ సోమన్న, భానోత్ జగిలాల్, బానోత్ వీరన్న, భూక్యా రవి, పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ

– దేవునూరి సతీష్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 27 మేజర్ న్యూస్): జనగామ ఎల్లంల గ్రామంలో గొర్రెల, మేకల ఉచిత నట్టల నివారణ కార్యక్రమాం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎల్లంల సర్పంచ్ దేవునూరి సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మేకలు మరియు గొర్రెలకు నట్టల మందులు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యదికారి డాక్టర్ సిహెచ్ శ్రీకాంత్, పశు వైద్య సిబ్బంది మరియు గొర్రెల కాపరుల సంఘం రైతులు పాల్గొనడం జరిగింది..

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వరంగల్ డీసీసీ అధ్యక్షులు





కొత్తగూడ డిసెంబర్ 27 (మేజర్ న్యూస్ (సూర్య) : మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వరంగల్ డీసీసీ అధ్యక్షులు అయూబ్ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలానికి చెందిన మహ్మద్ గౌసియా బేగం అనారోగ్యంతో మృతి చెందగా, వారి మ ృతదేహాన్ని డీసీసీ అధ్యక్షులు అయూబ్ సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలనిప్రార్థించారు.అంతేకాక మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఓదార్పు పలుకుతూ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# గిరిజన బాలికల వసతి గృహంలో

# ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీఓ

- విద్యార్థినుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి
- కొత్త గూడ ఎంపిడిఓ మున్వర్





కొత్తగూడ డిసెంబర్ 27 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలికల వసతి గ ృహంలో ఎంపిడిఓ మున్వర్ శనివారం రోజున ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వసతి గ ృహంలో విద్యార్థినులకు అందుతున్న భోజనం నాణ్యత, వసతి సౌకర్యాలు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, హాజరు రిజిస్టర్లు తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలి ంచారు. ఈ సందరరేగావిద్యార్థినులతో కలిసి భోజనం చేసి మాట్లాడిన ఎంపిడిఓ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతపై ప్రత్యేకంగా ఆరా తీసి, పోషకాహారం తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. వసతి గృహంలో లోపాలు కనిపిస్తే వెంటనే సరిదిద్దాలని, విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం గిరిజన విద్యార్థినుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఆ లక్ష్యం పూర్తిస్థాయిలో అమల య్యేలా అధికారులు బాధ్యతతో పని చేయాలని ఎంపిడిఓ మున్వర్ తెలిపారు. ఆకస్మిక తనిఖీల ద్వారా వసతి గ ృహాల్లో పారదర్శకత, బాధ్యత పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఆకస్మిక తనిఖీల ద్వారా వసతి గ ృహాల పనితీరులో పారదర్శకత పెరుగుతుందని విద్యార్థినులకు న్యాయం జరిగేలా తాను నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తానని ఎంపిడిఓ వెల్లడించారు.

# చైనా మాంజా విక్రయాలపై విస్తృత తనిఖీలు

# నిర్వహించిన సిఐ సత్యనారాయణ రెడ్డి



జనగామ టౌన్ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : జనగామ సి ఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ ఐ చెన్నకేశవులు పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం జనగాం పట్టణ పరిధిలోని వివిధ దుకాణాలు, వాణిజ్య కేంద్రాలలో నిషేధిత చైనా మాంజా విక్రయాలపై విస్త ృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందరరేగా అక్రమంగా మాంజాను నిల్వ చేసి విక్రయిస్తున్న దుకాణదారులను హెచ్చరించి, చట్ట విరుద్ధంగా మాంజా విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాంజా వాడకం వల్ల ప్రజలకు, ముఖ్యంగా పిల్లలు, యువత మరియు పక్షులకు ప్రాణాపాయం ఏర్పడే అవకాశం



ఉన్నందున ప్రభుత్వం చైనా మాంజాను పూర్తిగా నిషేధించిందని వివరించారు. ప్రజలు భద్రతను ద ృష్టిలో ఉంచుకుని నిషేధిత మాంజాను కొనుగోలు చేయకూడదని, విక్రయించకూడదని సూచించారు. తనిఖీల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, రాబోయే పండుగలు మరియు గాలిపటాల సీజన్ ద ృష్ట్యా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, అక్రమ మాంజా విక్రయాల సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## మేడారం, కొమురవెల్లి వెళ్లే భక్తులకి అందుబాటులో స్పెషల్ బస్సులు

జనగామ టౌన్ డిసెంబర్ 27మేజర్ న్యూస్ సూర్య, మేడారం కొమురవెల్లి కి వెళ్లే భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిఎం తెలిపారు. ఈ సందర్భంగా జనగామ బస్సు డిపో మేనేజర్ స్వాతి మాట్లాడుతు మేడారం వెళ్లే భక్తులకు జనగామ నుండి ప్రతి ఆదివారం, బుధవారం రోజులలో మేడారం కు స్పెషల్ బస్సులు అమ్మవారి గద్దెల వరకు వెళ్ళనున్నాయని తెలిపారు. అదేవిధంగా కొమురవెల్లికి ప్రతి ఆదివారం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేక బస్సులలో మహాలక్ష్మి పథకం వర్తిస్తుంది. వివరాలకు 7382926139 లో సంప్రదించాలని కోరారు

## జీవో 252 వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల ఆందోళన

### - ఏవోకు వినతిపత్రం






జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 27 మేజర్ న్యూస్): జనగామ జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252 ను వెంటనే సవరించాలని జనగామ జిల్లా టీయూడబ్ల్యూజే హెచ్-143 జర్నలిస్టులు జాల రమేష్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్నార్ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలని జనగామ కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. అనంతరం ఏ ఓ శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందరరేగా టియుడబ్ల్యూజే హెచ్-143 నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 23వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని జర్నలిస్ట్ లు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేదని.. ఇప్పుడు అది రద్దు చేసి, స్టేట్, జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులివ్వాలని నిర్వహించడం దారుణమన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు. కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు ఇచ్చేవారని, ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని, కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్ పై' అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు. ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనగామ టియుడబ్ల్యూజే హెచ్-143 అధ్యక్షుడు జాల రమేష్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్ ఆర్ అనిల్ కుమార్, చౌదర్పల్లి ఉపేందర్, చెల్లోజు నవీన్ కుమార్, తౌటి గణేష్, జంపాల శ్రీనివాస్, పన్నీరు బానుచందర్, కన్నారపు శివశంకర్, వట్టుపల్లి రేవంత్, చుంచు శ్రీకాంత్, బండి శ్రీనివాస్, మంగ శంకర్, కూచన సుప్రీమ్, సివిఆర్ రవీందర్, సలీం, ఎండి ఇజాజ్, రాజు, గౌతమ్ భాస్కర్, అంబటి బాలరాజు, నీల నరేష్, రంజిత్, సాయి, గణేష్ వేణు మాధవ్, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు..